# నవతరం

నేటితరం కోసం...

హైదరాబాద్ | గురువారం, జనవరి 22, 2026 | సంపుటి:11 | సంచిక :267 | పేజీలు: 8 | వెల : రూ.5




కాంగ్రెస్ సమావేశానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేను ఎలా అనుమతిస్తారు?: జీవన్‌రెడ్డి

# దావోస్‌లో 'జాయిన్ ది రైజ్'


## హైదరాబాద్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఫాలో అప్ సదస్సు నిర్వహించాలి





పొలిటికల్ బ్యూరో, నవతరం: ప్రతి ఏడాది జులైలో హైదరాబాద్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఫాలో అప్ సదస్సు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. దావోస్‌లో జరిగిన 'జాయిన్ ది రైజ్' కార్యక్రమంలో ఈ ప్రతిపాదనకు గ్లోబల్ బిజినెస్ లీడర్లు, పాలసీ నిర్ణేతలు ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. ఈ రోజుల్లో పెట్టుబడుల ఒప్పందాలు, వ్యాపారవాణిజ్య నిర్ణయాలకు ఒక సంవత్సరం చాలా ఎక్కువ సమయమని ముఖ్యమంత్రి అన్నారు. అందుకే ప్రతి ఏడాది జులై లేదా ఆగస్టులో హైదరాబాద్‌లో ఫాలో అప్ ఫోరం నిర్వహించాలని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ప్రతినిధులకు సూచించారు. హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైందని, 5.75 లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు ఆకర్షించిందని ముఖ్యమంత్రి తెలిపారు.

"ప్రతి ఏడాది మేము ఎంవోయూలపై సంతకాలు చేయడానికి దావోస్‌కు వస్తాం. కానీ ఈసారి గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావడంతో, తెలంగాణ రైజింగ్ విజన్, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పాలసీలను ప్రపంచానికి చూపించడానికి వచ్చాం," అని తెలిపారు. హైదరాబాద్ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లకు ప్రధాన కేంద్రంగా మారిందని ముఖ్యమంత్రి అన్నారు. మూసీ నది పునరుజ్జీవనంతో పాటు రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేసి నైట్ టైమ్ ఎకానమీపై దృష్టి పెడుతామని చెప్పారు. దేశంలోనే 24 గంటలు పనిచేసే తొలి నగరంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని ప్రకటించారు. ఇందులో 50 శాతం కంటే ఎక్కువ గ్రీన్ కవర్ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలను ప్రదర్శించారు. అదే వేదికపై తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్, తెలంగాణ నెక్స్ట్-జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 20262030ను ఆవిష్కరించారు. సమావేశంలో పాల్గొన్న మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి హైదరాబాద్‌లో మెట్రో రైలు విస్తరణ, చెరువులుకుంటల పునరుజ్జీవనం వంటి గేమ్ చేంజర్ ప్రాజెక్టులను వివరించారు. కొత్తగా ప్రతిపాదించిన క్యూర్, ప్యూర్, రేర్ ఆర్థిక వృద్ధి జోన్ల ప్రణాళికలను ప్రస్తావించారు. తెలంగాణలో అపారమైన పెట్టుబడి అవకాశాలు ఉన్నాయని, సాంకేతికత, అనుభవం, నైపుణ్యాల పరంగా గ్లోబల్ కంపెనీల సహకారం స్వీకరిస్తామని తెలిపారు. ప్రముఖ నటుడు చిరంజీవి ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ముఖ్యమంత్రి తో కలిసి వారు విందులో పాల్గొన్నారు.





**ఉత్తరాఖండ్‌లోని దేవభూమిలోని రుషికేశ్‌లో మోక్షాన్ని ఇచ్చే గంగా దేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా. అనంతరం ఆయన మాట్లాడుతూ... శాశ్వతమైన, నిరంతరాయమైన గంగా మాత మన సంస్కృతితో పాటు నాగరికత, జీవితానికి ప్రాథమిక పునాది. అందరి క్షేమం కోసం గంగామాతను ప్రార్థిస్తున్నామన్నారు అమిత్ షా. - నవతరం, ఉత్తరాఖండ్ - దేవభూమి**

# ఫోన్ ట్యాపింగ్ విచారణ పేరుతో మభ్యపెట్టే ప్రయత్నం: కవిత



గుంటనక్క కలిసి ప్రజలను మోసం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఈ విచారణతో తనలాంటి బాధితులకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదని స్పష్టం చేశారు. బుధవారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో తెలంగాణ ఉద్యమనేత, మాజీ మంత్రి ముచ్చర్ల సత్యనారాయణ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కవిత నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయితీ ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసిందని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై ప్రశ్నలు తలెత్తకుండా ఉండేందుకే ఫోన్ ట్యాపింగ్ విచారణ పేరుతో ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని విమర్శించారు. ఈ వ్యవహారంలో గుంపు మేస్త్రీ, గుంటనక్క ఇద్దరూ కలిసే పనిచేస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రజలను తప్పుదోవ పట్టించడమే ఈ డ్రామా వెనుక ఉన్న అసలు ఉద్దేశమన్నారు. ప్రభుత్వమే పరిష్కరించాల్సిన అంశాలను పక్కనపెట్టి, వివాదాల ద్వారా కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. జాగృతి ఇంకా పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా రూపుదిద్దుకోలేదని కవిత తెలిపారు. ఈ కారణంగానే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ పరంగా పోటీ చేయడం లేదన్నారు. అయితే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, యువత, మహిళల్లో ఎవరైనా తమను సంప్రదిస్తే పూర్తి మద్దతు అందిస్తామని చెప్పారు. అవసరమైతే తాను, జాగృతి నాయకులు స్వయంగా ఎన్నికల ప్రచారం చేస్తారని వెల్లడించారు. సికింద్రాబాద్ జిల్లా అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై కూడా కవిత స్పందించారు. అధికారంలో ఉన్న పదేళ్లలో సికింద్రాబాద్ జిల్లా కావాలని అడిగిన వారిని అణిచివేసిన బీఆర్ఎస్ పార్టీ, ఇప్పుడు జిల్లా ఏర్పాటు కోసం ఉద్యమిస్తామని చెప్పడం విచిత్రంగా ఉందన్నారు. జిల్లాల పునర్విభజన ఎప్పుడు జరిగినా సికింద్రాబాద్‌ను జిల్లా చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. అలాగే ఒక జిల్లాకు పీవీ నరసింహారావు పేరు పెట్టాలని సూచించారు. బీసీ కులాలు, ఉపకులాలకు అన్యాయం జరగకుండా జాగృతి తరఫున సమాచారం సేకరించి సమగ్ర నివేదిక సిద్ధం చేస్తామని కవిత తెలిపారు. ఇది ప్రభుత్వ బాధ్యత అయినప్పటికీ, ప్రస్తుత పాలకులపై తనకు నమ్మకం లేదన్నారు. కొత్త పార్టీ ఏర్పాటు దిశగా కసరత్తు వేగంగా సాగుతోందని, జాగృతి ఒకరోజు తప్పకుండా అధికారంలోకి వస్తుందని ఆమె పేర్కొన్నారు. సింగరేణి అంశంపై మాట్లాడుతూ.. సైట్ విజిటింగ్ సర్టిఫికేట్ విధానం ఎప్పటినుంచో ఉన్నదేనని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత దాన్ని ప్రధాన నిబంధనగా మార్చి కొందరికే టెండర్లు కట్టబెడుతోందని ఆరోపించారు.

# 16మందికి ఐఏఎస్‌లుగా పదోన్నతి ఓ చరిత్ర

## తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి

## సీఎం, సీఎస్, ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలు తెలిపిన జేఏసీ నాయకులు

హైదరాబాద్, నవతరం: గ్రూపు-2లో డిప్యూటీ తహశీల్దార్లుగా ఎంపికైన 16 మందికి ఐఏఎస్(కన్‌ఫర్డ్)లుగా పదోన్నతి కల్పించడం రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ, తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఏనాడు కూడా ఏకకాలంలో 16 మందికి ఐఏఎస్ రాలేదన్నారు. ఇంత భారీ మొత్తంలో గ్రూపు 2 అధికారులకు ఐఏఎస్(కన్‌ఫర్డ్)లుగా పదోన్నతి కల్పించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. బుధవారం లచ్చిరెడ్డి, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నాయకులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును కలిసి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి 16 మందికి ఐఏఎస్(కన్‌ఫర్డ్)లుగా పదోన్నతి కల్పించడం అనేది ఒక చరిత్రగా మిగిలిపోనుందని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ఏనాడు కూడా ఒకేసారి 16 మంది ఐఏఎస్‌లుగా పదోన్నతి కల్పించిన సందర్భం లేదన్నారు. ఇందుకు సీఎం రేవంత్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, ఇతర ప్రభుత్వ పెద్దల సహకారం, కృషితోనే సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా ఐఏఎస్‌లుగా పదోన్నతి పొందిన 16 మందికి లచ్చిరెడ్డి, ఇతర జేఏసీ నాయకులు పేరుపేరున శుభాకాంక్షలు తెలిపారు.



### సీఎస్ దృష్టికి ఉద్యోగుల సమస్యలు..

రాష్ట్రంలోని వివిధ విభాగాలలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి కోరారు. ఉద్యోగులకు న్యాయబద్ధంగా రావాల్సిన బిల్లులు, ఇతర సౌకర్యాలను కల్పించాలన్నారు. బుధవారం తెలంగాణ ఉద్యోగుల ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును కలిసి సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి విభాగాల వారీగా సమస్యలను సీఎస్‌కు వివరించారు. రాష్ట్రంలో రెవెన్యూ శాఖలో తహశీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించాలని కోరారు. అర్హులైన తహశీల్దార్లు ఉన్నప్పటికీ వీరికి పదోన్నతి కల్పించడం లేదని గుర్తు చేశారు. వివిధ విభాగాలలో ఖాళీగా ఉన్న డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల వివరాలను కూడా సీఎస్ దృష్టకి తేవడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మొదటి మరియు రెండవ త్రైమాసికాల కోసం తహసీల్దార్లకు నెలకు రూ.33,000/- చొప్పున అద్దె వాహనాల ఖర్చులను మంజూరు చేసిందన్నారు. దాని ప్రకారం తహసీల్దార్లు ట్రెజరీలు మరియు పే అండ్ అకౌంట్స్ కార్యాలయాలలో బిల్లులు సమర్పించినప్పటికీ క్లెయిమ్ కాలానికి సంబంధించి ప్రభుత్వం నుండి కొనసాగింపు ఉత్తర్వులు అవసరమని పేర్కొంటూ ఆ బిల్లులను తిరస్కరించారని గుర్తు చేశారు. సీసీఎల్ఏ, తహసీల్దార్లు ప్రైవేట్‌గా అద్దెకు తీసుకుంటున్న వాహనాల ఖర్చులను క్లెయిమ్ చేసుకునేందుకు కొనసాగింపు ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారన్నారు. 202526 ఆర్థిక సంవత్సరానికి తహసీల్దార్లకు కేటాయించిన అద్దె వాహనాల ఖర్చులను క్లెయిమ్ చేసుకునేందుకు కొనసాగింపు ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా కోరారు. సీపీఎస్ ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఫ్యామిలీ పెన్షన్ ఉద్యోగి మరణించిన తేది నుండి మంజూరు చేయాలని కోరారు. ఇదే కాకుండా సీపీఎస్ ఉద్యోగులు చెల్లించే 10% సీపీఎస్ కాంట్రిబూషన్ తో పాటు ప్రభుత్వం చెల్లించే 10% సీపీఎస్ కాంట్రిబూషన్ సకాలంలో చెల్లించాలని, కరువు భత్యం వాయిదాలలో కాకుండా ఏక మొత్తంగా చెల్లించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే 10% సీపీఎస్ కాంట్రిబూషన్‌ను కేంద్ర ప్రభుత్వ గజెట్ నోటిఫికేషన్ ప్రకారం 14% కు పెంచాలని కోరారు. రాష్ట్రంలో జూనియర్, డిగ్రీ కళాశాలలో కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న అధ్యాపకుల సర్వీసులను క్రమబద్ధీకరించారని గుర్తు చేశారు. కానీ, నేటికి వారి ప్రొబిషన్ డిక్లరేషన్ చేయకపోగా, ఇంక్రిమెంట్ కూడా ఇవ్వలేదన్నారు. తక్షణమే వీరి సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కోరారు. అన్ని రకాల సమస్యలను పరిష్కరించేందుకు సీఎస్ సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా ఛైర్మన్ లచ్చిరెడ్డి, జేఏసీ నాయకులు ఎస్.రాములు, రమేష్ పాక, దర్శన్‌గౌడ్, రజిని, సమ్మయ్య, తదితరులు తెలిపారు. .

# ప్రభుత్వం 14 ఏళ్ల కుర్రాడి ప్రశ్నలకు భయపడుతోందా!

**ఆ కుర్రాడి మీద విచారణ చేపట్టమని ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదైంది.....!..**

**ఆటపాటల వయసులో**

**రాజ్యాంగపు పుటలను వల్లెవేస్తున్న అక్షర విస్ఫోటనం వాడు.....!..**

**ముక్కుపచ్చలారని ముఖమే కావచ్చు**

**కానీ, వ్యవస్థల పునాదులు కదిలేలా**

నిజం మాట్లాడే ధైర్యం వాడి సొంతం......!.. నేడు హక్కుల కోసం రాజ్యాంగ సూత్రాలకు అనుగుణంగా మాట్లాడ్డం కూడా తప్పు.....!.. అలాంటప్పుడు రాజ్యాంగానికి ప్రజాస్వామ్యానికి విలువ ఎక్కడిది.....!... హక్కుల కోసం మాట్లాడితే ముక్కు పచ్చలారనివారిని కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారా.....!... బావ స్వేచ్ఛ కనుమరుగు కానున్నదా.....!.. నవతరం: అక్షరానికి కులం అంటగట్టినా

ప్రశ్నకు సంకెళ్లు వేయాలని చూసినా
అణగారిన గొంతుకల ప్రతిధ్వనిలా
అశ్వమిత్ వినిపిస్తూనే ఉంటాడు!
తుపాకీ గుండు కన్నా
చూపుడు వేలు చూపే "చదువు" శక్తివంతమైనదని
చాటి చెబుతున్న ఈ తరం ఏకలవ్యుడు వాడు!
భయపెట్టే కొద్దీ
మరింత బలంగా మొలిచే ధిక్కారపు విత్తనం వాడు!

కులాల గొప్పలు.. ప్రభుత్వాలకు తొత్తులుగా ఉంటున్న సోకాల్డ్ 'ఇన్ ఫ్లుయెన్సర్లు' బూతులతో, అనవసరపు కంటెంట్‌తో మిలియన్ల వ్యూస్ సంపాదిస్తున్న ఈ రోజుల్లో, ఒక 14 ఏళ్ల కుర్రాడు నిక్కచ్చిగా నిజం మాట్లాడుతుంటే అతనికి లభించింది ఏంటో తెలుసా అభినందనో అవార్డో అనుకునేరు..అతడి మీద కేసునులుఎఫ్ఐఆర్ లు నమోదు చేయటం. అసలు రాజ్యానికి ప్రశ్నంటేనే భయం కదా.

దేశంలో అత్యధిక జనాభా కలిగిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో లక్నో లో , 14 ఏళ్ల ఒక బాలుడిపై పోలీసులు ఎఫ్ ఐ ఆర్ ఎనమోదు చేశారన్న వార్త ఇప్పుడు సంచలనం. ఆ బాలుడి పేరు అశ్వమిత్ గౌతం. చేతిలో ఎటువంటి మారణాయుధాలు లేవు, గుండె నిండా రాజ్యాంగం పట్ల గౌరవం, మెదడు నిండా డా. బి.ఆర్. అంబేద్కర్, అబ్దుల్ కలాం, భగత్ సింగ్ వంటి మహనీయుల ఆలోచనలు నింపుకున్న చిన్న బిడ్డ వాడు. అశ్వమిత్ చేసిన..చేస్తున్న ఏకైక "నేరం" ఏంటో తెలుసా తన యూట్యూబ్ ఛానెల్ ద్వారా వాస్తవాలను, సమాజంలోని అసమానతలను నిర్భయంగా ఎత్తిచూపుతూ ప్రశ్నించటం.తన వయసు పిల్లలు ఆటపాటల్లో నిమగ్నమయ్యే సమయంలో అశ్వమిత్ దేశ రాజ్యాంగం గురించి, హక్కుల గురించి చదువుకున్నాడు. సాధారణ బాల్యం అందరిలాగే కానీ పుస్తకాలు చదువుతూ కంపేర్ చేస్తూ నిజాలను తెలుసుకునే తెగువ చూపుతూ ఎందుకు ఇలా ? అని ప్రశ్నించే సామాజిక విశ్లేషకుడిగా మారిన ఈ

దళిత సామాజిక వర్గం నుండి వచ్చిన అశ్వమిత్ ప్రభుత్వమే భయపడేలా ప్రశ్నల శరాలు వదులుతున్నాడు.

ఎటువంటి పెద్ద స్టూడియోలు, లైటింగ్ లేకుండా ఒక సామాన్యమైన మొబైల్ ఫోన్‌తో ఈ చిన్నోడు చేసే వీడియోలు లక్షలాది మందిని ఆకర్షించాయి. అతను చెప్పే విషయాల్లో ఉన్నసాధికారికత (అథారిటీ) చూసి సీనియర్ జర్నలిస్టులు సైతం ముక్కున వేలేసుకుంటున్నారు.



ప్రభుత్వాలు తరచుగా పిల్లల మేధస్సుకు అవార్డులు ఇస్తుంటాయి. సైన్స్ రంగంలోనో, క్రీడల్లోనో రాణించినప్పుడు ప్రశంసించే వ్యవస్థలు.. అదే మేధస్సు సామాజిక విశ్లేషణ వైపు, ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే వైపు మళ్ళినప్పుడు ఎందుకు ఉలిక్కిపడుతున్నాయి?

అశ్వమిత్ఎక్కడా విద్వేష పూరిత ప్రసంగాలు (వ్యతిరేకమైన ప్రసంగాలు లేవు. చేయలేదు. కేవలం పుస్తకాలలో ఉన్న చరిత్రను, రాజ్యాంగంలో ఉన్న చట్టాలను ప్రస్తుత పరిస్థితులతో పోలుస్తూ మాట్లాడుతున్నాడుప్రశ్న అనేది ప్రజాస్వామ్యానికి ప్రాణం అని చిన్న వయసులోనే తెలుసుకున్న ఈ 14 ఏళ్ల బాలుడి ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, అతని గొంతు నొక్కడానికి చట్టపరమైన కేసులు వాడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధం.

అశ్వమిత్ ఉదంతం బయటకు వచ్చినప్పటి నుండి దేశవ్యాప్తంగా మేధావులు, నెటిజన్లు అతనికి మద్దతుగా నిలుస్తున్నారు. "ఒక 14 ఏళ్ల బాలుడికి ఇంతపెద్ద వ్యవస్థ ఎందుకు భయపడుతోంది?" అన్న ప్రశ్న ఇప్పుడు ప్రతి గొంతులోనూ వినిపిస్తోంది.

కులాల గొప్పతనం ,, ప్రభుత్వాలకు భజన చేసే సోకాల్డ్ 'ఇన్ ఫ్లుయెన్సర్లు' బూతులతో, అనవసరపు కంటెంట్‌తో మిలియన్ల వ్యూస్ సంపాదిస్తున్న ఈ రోజుల్లో, ఒక కుర్రాడు నిక్కచ్చిగా నిజం మాట్లాడుతుంటే అతన్ని అభినందించాల్సింది పోయి కేసులు పెట్టడం దారుణం.

అశ్వమిత్ గౌతం.. నివురు గప్పిన నిప్పులాంటి అణగారిన వర్గాల చైతన్యానికి ప్రతిరూపం. అంబేద్కర్ చెప్పిన "చదువు, సమీకరించు, పోరాడు" అనే సూత్రాన్ని అక్షరాలా పాటిస్తున్నాడు. చట్టపరమైన వేధింపులతో ఆలోచనలను ఆపలేరని ఈ వ్యవస్థలు గుర్తించాలి. అశ్వమిత్ వంటి గొంతుకలకు తోడుగా నిలబడటం అంటే రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే.

**అశ్వమిత్ గౌతంకి పెరుగుతున్న మద్దతు, వేచి చూడాలి పాలకుల నిర్ణయాలు. .(మెర్సీ మార్గరెట్)సౌ జన్యముతో)**

**- నవతరం :ఉత్తర ప్రదేశ్...**

# నీ పిలుపే తెలుగుకు గెలుపు!



భాష ఆయన గుండె ఘోష..
అమ్మ గర్భాలయంలో
నవమాసాల
మాతృభాష కోర్సును
పూర్తిచేసి బయటికొచ్చాక
ఆ అమ్మకే అమ్మభాష నేర్పిన
అచ్చమైన తెలుగోడు..
నీ భాష నీ గుండెని తట్టాలన్నా..
అక్కడి భావాలను వెతికిపట్టాలన్నా
గ్రాంధికం నీ మాధ్యమం..
వ్యవహారికమే నీ ఉద్యమం..
అన్న గిడుగు..
ఈరోజున
నీ భాషా సంస్కృతికి గొడుగు!

తెలుగు మాత్రమే చదివి
ఊరుకోని గిడుగు..
మరిన్ని భాషలు నుడివి
ఎన్నో భాషల
సారమ్ము తెలిసి..
మాతృభాష సొగసు
గని మురిసి..
వ్యావహారికాన్ని వ్యాప్తి చేసి
తెలుగు పొద్దుకు
తానే వేగుచుక్కై..
తెలుగు జాతికి
తానే పెద్దదిక్కై..!

ఎక్కడుంటే అక్కడే పోరు..
మాతృభాష కోసం ఆతృత...
గ్రాంధికమ్ము నెత్తిన పిడుగు
వ్యవహార భాషోద్యమ
స్థాపక ఘనుడు గిడుగు
చదివితివా..నేర్చితివా
అంటే నీ చదువు
అక్కడే ఆగిపోతుందని..
నీకొచ్చిన భాషే
నీ యవ్వారం..
అదే నీ చదువుల సారం..
ఇలా చేసి ఉద్బోధ..
తీర్చాడు తెలుగోడి బాధ!

గుండె రగిలే భావానికి..
కడుపు మండే ఆకలికి..
ఒళ్లు మరిచే ఉద్వేగానికి..
ఆకాశం లాంటి ఆవేశానికి..
నీ వ్యక్తీకరణ..
నీ భాషలోనే
ధృవీకరణ..
ఎవరి సులువు
వారి వాడుక భాషే..!
అంతేనా..ఆనాడు తెలుగోడి
గుండెల్లో రగిలిన స్వరాజ్యకాంక్ష..
స్వరాష్ట్ర పిపాస..
దిక్కులు పిక్కటిల్లగ
చెప్పాలంటే
నువ్వు నేర్చిన సొంత బాస..
నువ్వు మెచ్చిన నీ యాస..
అది నీకే వర్తింపు...
దాంతోనే తెలుగుకు గుర్తింపు..!
ఇదంతా గిడుగు తెగింపు..
నీ భాష తెనుగింపు..!

తేట తేనియల తెల్లని
పాల మీగడ గిడుగు..
కూరి తెలుగు భాషకు
గొడుగు గిడుగు..!
ఆయన తెలుగు సరస్వతి
నోముల పంట...
ఆయన వాదం అర్థం కాక
తెలుగు వారికి
ఎంత కష్టం
ఎంత నష్టం..!
ఇది పెద్దల మాట..
తేనెల మూట..!!!

వ్యావహారిక భాషోద్యమ
పితామహుడు
గిడుగు రామ్మూర్తి
వర్ధంతి 22.01.1940..
సందర్భంగా
అక్షర ప్రణామాలు..

**- ఎలిశెట్టి సురేష్ కుమార్**
విజయనగరం
9948546286
7995667286

# సంస్కృతాంధ్ర కళాశాలలపై కాస్తంత దృష్టి సారించండి



ప్రభుత్వ విద్యాసంస్థలు...అలాగే సంక్షేమ వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు, ఆహార మెనూ పట్ల రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ వహిస్తుండటం అభినందనీయం....తాజాగా పర్యవేక్షణకై 9 ప్రభుత్వ శాఖల అధికారులతో జాయింట్ కమిటీ ఏర్పాటు చేయటం జరిగింది. అయితే వేలాదిమంది భాషా పండితులను అందించిన ఓరియంటల్ కళాశాలల పట్ల కనీస శ్రద్ధ కనిపించటం లేదు. ఏపీ లో 60 కళాశాలలు ఉండగా ప్రస్తుతం ఐదు కలశాలు నడుస్తున్నాయి. ఒకటి తిరుపతి లో టీటీడీ ఆధ్వర్యంలో, రెండోది విజయనగరం లో ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్నాయి.ఇక కోవూరు లో హాస్టల్ లేదు. జిల్లెళ్ళమూడి లో ఏడెకరాల భూమి ఫలసాయంతో నడుస్తుంటే 287 ఎకరాల మాగాణి భూమి ఫల సాయంతో నడిచే తిమ్మసముద్రం లోని శ్రీ గోరంట్ల వెంకన్న కళాశాల దయనీయ స్థితిలో నడుస్తున్నది. దేవాదాయ శాఖ అధికారుల జీత భత్యాలలో నామ మాత్రంగానైన ఖర్చులేదు. గత 50 ఏళ్లుగా కూడా కనీసం సరైన మరుగుదొడ్లు.....హాస్టల్ భవనం లేదు. గతంలో వరండాలోనే నిద్రించేవారు. ప్రస్తుతం 80 మంది విద్యార్థులు ఉంటే వీరిలో 70 మంది ఆడపిల్లలు కళాశాల వెలుపల కునరిల్లుతున్న భవనాల్లో కాలం వెళ్లదీస్తున్నారు. సరైన హాజరు లేకనే రెండేళ్ల క్రితం భాషా ప్రవీణ (తెలుగు) కోర్సు రద్దయింది అసలు ఉన్నత విద్య శాఖ విద్యా మండలి




అధికారులు ఎందుకు పట్టించుకోవటం లేదో అర్థం కావడం లేదు. మెనూ....కనీస సౌకర్యాల పట్ల ఆకస్మిక తనిఖీలు ఎందుకు లేవు.....ఈ ఒక్క కళాశాల పట్ల కనీసం కోట్లాది రూపాయల ఆస్తుల పరిరక్షణ కోసమైనా శ్రద్ధ వహించాల్సి ఉంది. ఈ ఆస్తులతో అసలు సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటు చేరవచ్చు.

**- నిమ్మరాజు చలపతిరావు, విద్యార్థి సంఘ పూర్వ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్.**

## సస్పెండైన అదనపు కలెక్టర్ ఇంట్లో సోదాలు.. కోట్లాది రూపాయలు అక్రమ ఆస్తులు గుర్తింపు

### గత నెలలో రూ.60 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకీ చిక్కిన వెంకట్ రెడ్డి

### ఖరీదైన విల్లా, లక్షల విలువ చేసే ఓపెన్ ప్లాట్లు, వ్యవసాయ భూమి గుర్తింపు

### రూ.30 లక్షల నగదు, రూ.44.03 లక్షల బ్యాంకు బ్యాలెన్స్ గుర్తింపు

పాఠశాల అనుమతికి సంబంధించి గత ఏడాది డిసెంబర్‌లో రూ.60 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి పట్టుబడి, సస్పెన్షన్‌కు గురైన హన్మకొండ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట్ రెడ్డి నివాసంలో ఏసీబీ అధికారులు ఈరోజు సోదాలు నిర్వహించారు. ఆయన ఇల్లుతో సహా మొత్తం ఏడు చోట్ల సోదాలు నిర్వహించిన అధికారులు భారీగా ఆస్తులను గుర్తించారు. వీటి విలువ సుమారు రూ.7.69 కోట్లు ఉంటుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. సోదాల్లో సుమారు 4.65 కోట్లు విలువైన విల్లాతో పాటు ఒక ఫ్లాట్‌ను గుర్తించారు. అలాగే, రూ.60 లక్షల విలువ చేసే ఒక దుకాణం, రూ.65 లక్షల విలు వైన ఎనిమిది ఓపెన్ ప్లాట్లు, 14.5 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. బహిరంగ మార్కెట్లో వీటి విలువ మరింత ఎక్కువగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## మున్సిపల్ ఎన్నికల ముందు కీలక బదిలీలు

హైదరాబాద్, జనవరి 21: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే రాష్ట్ర ప్రభుత్వం కీలక పరిపాలనా మార్పులు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా 40 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీతో పాటు మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో పెద్దఎత్తున బదిలీలు జరిగాయి. జీహెచ్ఎంసీలో పలువురు కమిషనర్లు, మేనేజర్లకు కొత్త బాధ్యతలను అప్పగించింది. రామగుండం, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ, ఆదిలాబాద్, మంచిర్యాల, బెల్లంపల్లి, భైంసా తదితర పట్టణాల్లో కమిషనర్ల మార్పులు చోటుచేసుకున్నాయి. మున్సిపల్ పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించడమే లక్ష్యంగా ఈ బదిలీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. బదిలీ అయిన అధికారులు వెంటనే తమ కొత్త పోస్టింగ్‌లకు రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. విధుల్లో చేరడంలో ఆలస్యం చేస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని స్పష్టం చేసింది. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ జాయింట్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రమోషన్లతో పాటు పరిపాలనా అవసరాల మేరకు ఈ మార్పులు జరిగాయని అధికారులు వెల్లడించారు. ఎన్నికల ముందు మున్సిపల్ వ్యవస్థలో కీలక స్థానాల్లో కొత్త అధికారులను నియమించడం ద్వారా పరిపాలనపై పట్టు సాధించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. రాజేష్ కుమార్ ప్రమోషన్‌తో జీహెచ్ఎంసీ, టి.ఎస్.వి.ఎన్. త్రిలేశ్వరరావు CÊDMA హెడ్ ఆఫీస్, బి. సత్యనారాయణ రెడ్డి ప్రమోషన్‌తో జీహెచ్ఎంసీకి, ఆర్. వెంకట గోపాల్ గజ్వేల్ మున్సిపల్ కమిషనర్, ఉమా మహేశ్వర రావు ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్, పి. రామాంజుల రెడ్డి మహబూబ్‌నగర్ కార్పొరేషన్, బి. తిరుపతి కాగజ్‌నగర్ కమిషనర్ (ప్రమోషన్) నాగరాజు నేరెడ్‌చర్ల మున్సిపల్ కమిషనర్, వై. సుదర్శన్ ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్, సి.వి.ఎన్. రాజు రామగుండం కార్పొరేషన్ సెక్రటరీ, కె. సమ్మయ్య సచివాలయానికి రిపాట్రియేషన్

## కాంగ్రెస్ సమావేశానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేను ఎలా అనుమతిస్తారు?: జీవన్ రెడ్డి ఆగ్రహం

**బీఆర్ఎస్‌లోనే ఉన్నట్లు సంజయ్ అఫిడవిట్ ఇచ్చారన్న జీవన్ రెడ్డి**

**పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అవమానాలు ఎదుర్కొన్నామన్న జీవన్ రెడ్డి**

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే సమీక్షకు వస్తే కార్యకర్తలకు ఏమని సమాధానం చెప్పాలని నిలదీత**



నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సమీక్షలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పాల్గొనడంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ సమీక్షలో ఎలా పాల్గొంటారని ఆయన ప్రశ్నించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి విజయం సాధించిన పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పక్షాన కొనసాగుతుండడం తెలిసిందే. ఈరోజు గాంధీ భవన్‌లో నియోజకవర్గ సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే సంజయ్ పాల్గొనడంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలోనే జీవన్ రెడ్డి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం గాంధీ భవన్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేని కాంగ్రెస్ పార్టీ సమావేశానికి ఎలా అనుమతిస్తారని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లోనే ఉన్నట్లు సంజయ్ అఫిడవిట్ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ పదేళ్ళ పాలనలో తాము ఆ పార్టీ నుంచి అవమానాలను ఎదుర్కొన్నామని, అలాంటి పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేను తమ పక్కన కూర్చోబెట్టడం సరికాదని అన్నారు. పదేళ్లు బీఆర్ఎస్‌పై పోరాటం చేశామని, ఇప్పుడు పోరాటం చేసిన వారినే గాంధీ భవన్‌కు రానిస్తే కార్యకర్తలకు ఏమని సమాధానం చెప్పాలని నిలదీశారు. సమీక్ష సమావేశానికి సంజయ్ రావడం జీర్ణించుకోలేక తాను పీసీసీకి క్షమాపణలు చెప్పి గాంధీ భవన్ నుంచి బయటకు వచ్చానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం పోరాడిన వారిని చులకనగా చూసే పరిస్థితి వస్తుందని తాము ఊహించలేదని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సమావేశం పార్టీ విధానానికి, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ ఆలోచనలకు భిన్నంగా జరుగుతోందని అన్నారు. రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చేలా ఈ సమీక్ష సమావేశం ఉందని మండిపడ్డారు. నాలుగు దశాబ్దాలుగా తాను పార్టీలో ఉన్నానని, ఎన్నో కష్టాలను భరించానని తెలిపారు. కాంగ్రెస్ తన పార్టీయేనని, కేవలం ఈ రోజు సమీక్ష సమావేశం నుంచి మాత్రమే వెళ్లిపోతున్నానని తెలిపారు.

# దోషులను వెంటనే శిక్షించాలి

**సూపర్ మాక్స్ పరిశ్రమలో జరిగిన భారీ దొంగతనం**

**ఈ కేసులో పాతయాజమాన్యం, మల్హోత్ర పాత్ర పై సమగ్ర దర్యాప్తు చేయాలి**

**కార్మికులకు న్యాయం చేయాలి**

**సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ డిమాండ్..**




కుత్బుల్లాపూర్, నవతరం: గత డిసెంబర్ నెలలో సూపర్ మ్యాక్స్ పరిశ్రమలో జరిగిన భారీ దొంగతనంపై సమగ్ర విచారణ జరిపి కార్మికులకు న్యాయం చేయాలని,కార్మికులకు రావలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని సిఐటియు మండల కమిటీ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈ.దేవదానం, కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ లు మాట్లాడుతూ గత నెలలో సూపర్ మ్యాక్స్ పరిశ్రమలో భారీ దొంగతనం జరిగి దాదాపు 20 కోట్ల విలువ చేసే భారీ యంత్రాల చోరీ సంగతి విధితమే.. దర్యాప్తులో భాగంగా జీడిమెట్ల పోలీసులు హిమాచల్ ప్రదేశ్ కు యంత్రాలను తరలించారని అక్కడ యంత్రాలు ఉన్నట్టు గుర్తించి సీజ్ చేసి జీడిమెట్ల స్టేషన్ కు తరలించారు. చోరి కేసులో ప్రధాన నిందితులు ఇద్దరిని అరెస్టు చేసి మిగతా వారి కోసం గాలిస్తున్నామని అంటున్నారని, ఎస్సీయల్టీ ఆధీనంలో ఉన్న కంపెనీలో ఇంత పెద్ద భారీ దొంగతనం జరగడం దారుణం అన్నారు. ఎలాంటి కాగితాలు లేకుండా లారీలలో మిషనరీని హిమాచల్ ప్రదేశ్ వరకు తరలించడం అంత సులభం కాదని దీని వెనకాల పాత యాజమాన్యం మల్హోత్ర పాత్ర గురించి కూడా లోతుగా దర్యాప్తు చేయాలని,ఎస్సీయల్టీ ఆధీనంలో పనిచేస్తున్నటువంటి సెక్యూరిటీ గార్డ్స్ ఉండగా వాళ్లకు తెలవకుండా లారీలలో యంత్రాలు తరలించడం అంటే ఖచ్చితంగా కార్మికులకు అన్యాయం చేసే కుట్రగా సిఐటియు భావిస్తున్నమన్నారు. సూపర్ మాక్స్ కంపెనీ యూనియన్ నాయకులు జేఏసీ గా ఏర్పడి కార్మికులకు న్యాయం చేయాలని మూడు సంవత్సరాలుగా కోర్టుల చుట్టూ ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరుగుతూ ఉంటే ఎస్సీయల్టి ఆధీనంలో ఉన్న కంపెనీలో కార్మికులకు రావాల్సిన వేతనాలు చెల్లించకుండా నష్టపరిహారం ఇవ్వకుండా కంపెనీలో ఉన్న యంత్రాలను దొంగచాటుగా పక్కా ప్లాన్ ప్రకారం వారాలు వారాలు కంపెనీలో మాకాం వేసి దొంగిలించి తీసుకుపోతుంటే ఎస్సీయల్టి అధికారులకు తెలియకుండా ఉందంటే ఆలోచించాలన్నారు. సూపర్ మ్యాక్స్ కంపెనీ కార్మికులకు న్యాయం జరిగే వరకు సిఐటియు నాయకత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# గుర్రపుడెక్కను తొలగించండి



కూకట్పల్లి, నవతరం: హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అలీ తలాబ్ చెరువు లో సెవరేజ్ నీరు కలుస్తున్న కారణంగా, గుర్రపు డెక్క పెరిగి దోమల పెరుగుదలకు అనుకూల పరిస్థితులు ఏర్పడి కాలనీ వాసుల ఇబ్బంది మేరకు జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ వారి సిబ్బందితో కలసి పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... అలీ తలాబ్ చెరువులో సెవరేజ్ నీరు కలుస్తున్న కారణంగా, గుర్రపు డెక్క పెరిగి దోమల పెరుగుదలకు అనుకూల పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ సమస్యతో దగ్గరి కాలనీల ప్రజల్లో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల ఘటనలు పెరిగాయని చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని గమనించి, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ తో కలసి బుధవారం తొలిగంటలలోనే ఎంటమాలజీ, శానిటేషన్, ఇంజనీరింగ్, విభాగాలతో పాటు ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి సరస్సును పరిశీలించి ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న దోమల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని, సరస్సులోని గుర్రపు డెక్కను తొలగించి శుభ్రత చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు నర్నె శ్రీనివాస్. అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి, కీటక శాస్త్రం సూపర్వైజర్ నరసింహ వారి సిబ్బంది, ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, ఆల్విన్ వార్డు ఇంజనీరింగ్ ఏఈ యుగంధర్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ రవికుమార్, శానిటేషన్ డీఈఈ శంకర్ గణేష్, ఏఈఈ బస్సీ పటేల్, ఇన్స్పెక్టర్ సత్యనారాయణ వారి సిబ్బంది, ఇరిగేషన్ ఏఈ సర్వేశ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.







## ఇకపై ఇంటి వద్ద నుంచే ఫిర్యాదులు

హైదరాబాద్, నవతరం: తెలంగాణ పోలీస్ శాఖ ప్రజలకు మరింత సులభమైన సేవలు అందించేందుకు మరో కీలక సంస్కరణకు శ్రీకారం చుట్టింది. ఇకపై పోలీస్ స్టేషన్కు వెళ్లాల్సిన అవసరం లేకుండా బాధితులు తమ ఇంటి వద్ద నుంచే ఫిర్యాదు చేసుకునే అవకాశం కల్పిస్తోంది. పోలీస్ స్టేషన్కు రాలేని పరిస్థితుల్లో ఉన్నవారి ఇంటికే పోలీసులు వెళ్లి ఫిర్యాదులు స్వీకరించనున్నారు. వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, అనారోగ్యంతో ఉన్నవారు లేదా భద్రతా కారణాల వల్ల బయటకు రాలేని బాధితులకు ఈ నిర్ణయం పెద్ద ఊరటగా మారనుంది. ఫోన్ కాల్, ఆన్లైన్ అభ్యర్థన లేదా ఇతర మార్గాల ద్వారా సమాచారం అందగానే సంబంధిత పోలీస్ సిబ్బంది బాధితుల నివాసానికి చేరుకుని ఫిర్యాదు నమోదు చేయనున్నారు. ఈ విధానం ద్వారా ఫిర్యాదుల నమోదు ప్రక్రియ మరింత వేగవంతమవడంతో పాటు పోలీస్ వ్యవస్థపై ప్రజల నమ్మకం పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా గృహహింస, మోసం, వేధింపులు వంటి కేసుల్లో బాధితులకు ఇది ఎంతో సహాయపడనుంది. ఇదిలా ఉండగా, సైబర్ నేర బాధితుల కోసం తెలంగాణ పోలీస్ శాఖ ప్రారంభించిన 'సీ-మిత్ర' సేవ మంచి ఫలితాలు ఇస్తోందని అధికారులు తెలిపారు. సైబర్ మోసాలకు గురైన వారు తక్షణమే ఫిర్యాదు చేయడం ద్వారా నష్టాన్ని తగ్గించుకునే అవకాశం ఈ సేవ ద్వారా లభిస్తోందని పేర్కొన్నారు.




## జీహెచ్ఎంసీ, మున్సిపల్లో పనిచేసే కార్మికులను పర్మినెంట్ చేయాలి

**కె.యేసు రత్నం**

**ఏఐటీయూసీ మున్సిపల్ రంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

కుత్బుల్లాపూర్, నవతరం: కొత్తగా జీహెచ్ఎంసీ లో విలీనం అయినా మున్సిపల్ కార్మికులకు జీహెచ్ఎంసీ లో ఇచ్చే వేతనాలు ఇవ్వాలని, అలాగే కార్మికులకు వచ్చే బెనిఫిట్లు ఇవ్వాలని నిజాంపేట్ సర్కిల్ మేనేజర్ రమేష్ కు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఏఐటీయూసీ మున్సిపల్ రంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం, ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపల్ నుండి జీహెచ్ఎంసీ లో విలీనం అయినా కార్మికులకు జీహెచ్ఎంసీ వేతనాలు ఇవ్వాలని వారు గుర్తు చేశారు. చనిపోయిన కార్మికుల స్థానాలలో వారి వారసులను, రిటైర్ అయినా కార్మికల స్థానాలలో వారి వారసులను భర్తీ చేయాలనీ వారు డిమైండు చేశారు. అలాగే గతంలో చేసిన డిమైండు ప్రకారం మున్సిపల్, జీహెచ్ఎంసీ లో పని చేసే కార్మికులను పర్మినెంట్ చేయాలనీ వారు డిమైండు చేశారు. మరణించిన కార్మికుల దహన సంస్కార ఖర్చుకు 30,000/- రూపాయలు ఇవ్వాలని వారు కోరారు. అలాగే కార్మికుల ఆరోగ్యం ప్రతి మూడు నెలలకు ఒక సారి పరిశీలించాలని వారు గుర్తు చేశారు. కనుక పై డిమైండులు వెంటనే పరిష్కరించాలి లేని పక్షంలో పెద్ద ఎత్తున్న నిరసన కార్యక్రమలను నిర్వహిస్తాము అన్ని వారు హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఉజ్జయిని హరినాద్ రావు, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు ఆశీ. యాదయ్య, రాములు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.


# ది హోమ్ ఫర్ ఆర్ఫన్ స్టూడెంట్స్

Plot No. 174 to 176, phase -1 B.N. Reddy Nagar,, OPP. ICOMM, Cherlapally,
Hyderabad - 500 051. 9391221697

**చదువుకునే పేద విద్యార్థులకు సువర్ణ అవకాశం**

బి. యన్. రెడ్డి నగర్ ఫేజ్ - 1 ఐకాం ఎదురుగా చర్లపల్లిలో 1996 సం॥లో "ద హోంఫర్ ఆర్ఫన్ స్టూడెంట్స్" అనే విద్యార్థుల వసతి గృహము స్థాపించబడినది. ఈ సంస్థ నగరంలోని దాతల సహకారంతో నడుపబడుచున్నది. ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమంటే బాగా చదువగలిగి ఉండి. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువు మానేసేవారిని కూలీలుగా కార్మికులుగా మారకుండా సమాజానికి పనికివచ్చే మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని. గ్రామీణ పేద విద్యార్థులకు హైదరాబాద్ నగరంలో ఉండి చదువగలిగే ఆర్థిక స్తోమత లేనివారికి వసతి, భోజనం, పుస్తకాలు, నోట్పుస్తకాలు. బస్పాస్ మరియు పరీక్షఫీజులు కూడా చెల్లించి వారి భావి జీవితము అత్యున్న తంగా ఉండేలా తీర్చిదిద్దాలని మా ఆశయం.

ఇందులో అడ్మిషన్ పొందగలిగే విద్యార్థులకు కులము. మతము పట్టింపులు ఏమీ ఉండవు. ఇందులో చదువుకోదలచిన విద్యార్థులకు నగరంలో ఏదైనా కళాశాలలో అడ్మిషన్ పొంది ఉండపలెను మంచి మార్కులు వచ్చిన అనాథ విద్యార్థులకు తల్లి లేదా తండ్రి లేనివారికి గ్రామీణ పేద విద్యార్థులకు మేనేజ్మెంట్ తరవున కళాశాల యాజమాన్యంతో సంప్రదించి వీలైతే ఏదైనా మంచి కళాశాలలో ఫ్రీ అడ్మిషన్ ఇప్పించుటకు మా వంతు కృషి చేయగలము.

ఈ సంస్థ స్థాపించిన మొదటి సంవత్సరం నుండి ఇప్పటి వరకు ఇందులో చదివిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తూ అందరి మన్ననల్ని పొందుచున్నారు సుమారు 400 మంది గత 29 సం॥లలో ఈ హోమ్లో చదివి మంచి ఉద్యోగాలు సంపాదించి జీవితంలో స్థిరపడినారు

ఇందులో అడ్మిషన్ కోరకై విద్యార్థులు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి (ఇంటర్ 1. 2. ఏదైనా డిగ్రీ ఫస్ట్ ఇయర్వారు) దరఖాస్తుకు అర్హులు గ్రామీణ అనాథ విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది తల్లి లేదా తండ్రి లేని నిరుపేద విద్యార్థులు. పేద విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చును. విద్యార్థులు తమ మార్కులకు సంబంధించిన మెమా. అదే విధంగా బోనోఫైడ్ సర్టిఫికేట్స్ (ప్రస్తుతం చదువుతున్న కళాశాలకు సంబంధించినది). తల్లిదండ్రులు లేనిచో మరణ ధృవీకరణ పత్రము ఆదాయం సర్టిఫికేట్ (ఎం.ఆర్.ఓ. గారిచే ధృవీకరించబడినది అయి ఉండాలి). అన్ని సర్టిఫికేట్స్ యొక్కజిరాక్స్ కాపీలను మరియు రెండు పాస్పోర్టుసైజు పోటోలను పోంత చిరునామా కలిగిన స్టాంపులు అంటించి కవరును పోస్టు ద్వారాగాని. ఇమెయిల్ ద్వారాగాని. వాట్సప్ (9391221697) ద్వారాగాని. స్వయంగా గాని పైన ఉన్న చిరునామాకు వెంటనే పంపించగలరు. పూర్తి వివరాలకుపైన నెంబర్లకు సంప్రదించగలరు.

అడ్మిషన్లు ప్రారంభమైనవి

అడ్రస్ కొరకు SCAN చేయండి

మనవి : కళాశాల ప్రిన్సిపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు మరియు విద్యాశాఖ అధికారులు చదువుకునే పదవతరగతిలో ఉత్తీర్ణులైన పేద విద్యార్థులను ప్రోత్సహించి మా హోం కు పంపించగలరు.

గమనిక: ఈ వసతి కేవలం బాలురుకు మాత్రమే

Bittu Digitals Aler - 8919441120


## అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

కూకట్పల్లి, నవతరం: అంతర్రాష్ట్ర ఆలయ దొంగల ముఠా పట్టుబడింది! శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం (సర్దార్ పటేల్ నగర్)లో జరిగిన దొంగతనానికి పాల్పడిన ఒక పేరుమోసిన ముఠాను సీసీఎస్ కూకట్పల్లి జోన్, కేపీహెచ్బీ పోలీసులు విజయవంతంగా పట్టుకున్నారు. దొంగిలించబడిన 26 లక్షల విలువైన బంగారం, వెండి, రాగి ఆభరణాలు స్వాదీనం చేసుకున్నారు.





# ది హోమ్ ఫర్ ఆర్ఫన్ స్టూడెంట్స్ | THE HOME FOR ORPHAN STUDENTS

Plot No. 174 to 176, Phase -1 B.N. Reddy Nagar,, OPP. ICOMM, Cherlapally, Hyderabad - 500 051.



పదవ తరగతి పై బడిన చదువుతున్న ఇంటర్మీడియట్/ఐ.టి.ఐ/ పాలిటెక్నిక్/ డిగ్రీ/ ఇంజనీరింగ్/ పారా మెడికల్ కోర్సులు/ పి.జి కోర్సులు.

A golden Opportunity for Orphaned and underprivileged students studying Intermediate, ITI, Polytechnic, Degree, Engineering, Paramedical, or PG Courses after completing 10th class.

హైదరాబాద్లోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న అనాథ/ పేద విద్యార్థులకు సువర్ణ అవకాశం.

Students Studying in Government or Private Colleges in Hyderabad are Eligible.

మానవత్వం సహృదయం గల దాతల హార్థిక, ఆర్థిక సహాయ సహకారాలతో నిర్వహించబడుచున్న సంస్థ. గత 30 సం॥లలో సుమారు 400 మంది విద్యార్థులు ఈ హోమ్లో చదివి మంచి ఉద్యోగాలు సంపాదించి జీవితంలో స్థిరపడినారు.

With the support of kind-hearted and humanitarian donors, an organization is being run since last 30years about 400plus students studied and well setteled down happily in life.

బాలురకు మాత్రమే

ఉచిత వసతి, భోజనం, బస్పాస్, సౌకర్యాలతో

SCAN HERE For ADDRESS

ONLY FOR BOYS

Free Accommodation
Free Meals
Free Bus Pass
Other Essential Facilities.

అడ్మిషన్ల కొరకు పైన పేర్కొన్న అడ్రస్ లో సంప్రదించగలరు.

For Addmissions Please Contact the Address Mentioned Above

Cell: 9391221697




# నాన్నకు ప్రేమతో..

నాన్న..

నిన్ను చిన్నప్పటి నుంచి
కంటికి పాపలా చూసుకున్నాడని అనుకుంటున్నావేమో..
తన రెండు కళ్లు నువ్వే అయి నిను కాచాడు..!

నీకు కష్టం వచ్చినప్పుడు
తన రెండు చేతులూ చాచి
దగ్గరకు తీసుకున్నాడని
మురిసిపోతున్నావేమో..
అంతకు మించి తన గుండె తలుపులు తెరిచి అక్కడ
నిన్ను పొదుగుకుని
నీకు ఊరట కల్పించాడు..
తానూ అలా సేదదీరాడు..!

నీతో పాటు బయటికి వచ్చినప్పుడు నువ్వు అది కొను ఇది కొను అన్నప్పుడు
జేబులు చూసుకుంటూ
నిన్ను చూసి నవ్విన
వెర్రి నవ్వులు నీకు అర్థం అయ్యాయో లేదో..
ఆ క్షణాన నాన్నలో నువ్వు లోభిని చూసావేమో..
నీకోసం జేబులో ఉన్న
ఆ కాస్త డబ్బులూ ఖర్చు పెట్టేందుకు సిద్ధపడ్డ త్యాగి కనిపించి ఉండదు..
ఎందుకంటే అప్పుడూ నాన్న నీకు నవ్వుతూనే కనిపిస్తాడు!

నువ్వు గెలిస్తే తాను గెలిచినట్టు పొంగిపోయే నాన్న బడి నుంచి నువ్వు తెచ్చిన కప్పు..
ఒలింపిక్ మెడల్ మాదిరి
తన మెడలో వేసుకు తిరిగి
నీ చుట్టూ
తన కలల మేడలు కట్టేసుకుంటాడు..!

చిన్నప్పుడు నీ బదులు
నీ కలల్ని తాను కనే నాన్న..నువ్వు పెద్దయ్యాక నువ్వు కనే కలల్ని
నిజం చేసేందుకు
తాను శ్రమిస్తాడు..!

నీ గెలుపు తన గెలుపై..
నీ కష్టం తన కష్టమై..
నీ ఇష్టం ఒక్కోసారి
తనకు కష్టమైనా ఇష్టపడి..
నీ ప్రతి అడుగు
తన అరచేతిపై నుంచి పడేలా..
నీ నవ్వు తన బహుమానమై..
నువ్వే తన బలమై..
నీ ఉన్నతి తన ఆకృతై..
నీ ఎదుగుదల తన వరమై..
నువ్వే తన ఇహమై..పరమై..
బ్రతికే నాన్న నీ దృష్టిలో నాయకుడైనా కాకపోయినా
నువ్వు నాన్న జీవితకాలపు
హీరో..!

**ఎలిశెట్టి సురేష్ కుమార్**
**9948546286, 7995666286**

# ఒకగిరిజనేతరుడు శాశ్వత భవనం కట్టుకునేందుకు తీర్మానం!

## పేదవాడు, గడ్డి ఇల్లుకూలి పోయిందంటూ కహానీలు!

నవతరం: హుకుంపేట (పాడేరు అల్లూరి జిల్లా) : హుకుంపేట నాన్ ట్రైబ్ అక్రమ నిర్మాణం నిలిపివేసి ఐటిడిఏ పీవో బోర్డు పెట్టిన విషయం తెలిసిందే అయితే యధావిధిగా నిర్మాణం చేసుకునేందుకు ఒక గిరిజనేతరుడుకి ఐదవ షెడ్యూల్లో గృహ నిర్మాణం ఏర్పాటుకు ఒక తీర్మానం ఇవ్వడం అది కూడా ఐటీడీఏ పిఓ కు సమర్పించడం 1/70 చట్టం తుంగ్గలోకి తొక్కుతున్నట్లా కాదా నేడు గిరిజనులు హక్కులు చట్టాల కోసం పోరాడుతున్న పలు గిరిజన సంఘాలు, నాయకులే సమాధానం చెప్పాలి. ఈ తీర్మానం సారాంశం కూడా పూర్తిస్థాయిలో కల్పితమే దీనికి నిదర్శనం ఈ వహీద్ అనే నాన్ ట్రైబ్ ఇప్పటికే అనేక గృహాలు కట్టి అమ్మేశాడు. ఇప్పుడు కడుతున్న నిర్మాణం దగ్గర ఉన్న రెండు షాపులు వెనక ఇల్లు కూడా గతంలో ఒక నాన్ ట్రైబ్ దగ్గర కొన్నదే మహా అయితే కొని పది నుండి 15 సంవత్సరాల కాలం అవుతుంది, ప్రస్తుతానికి అక్కడ ఒక టీ స్టాల్ ఒక టైలరింగ్ షాప్ ఉంది దానిని దాచిపెట్టి పూరిగుడిసె ఉండేది తుఫాన్ కారణంగా పడిపోయింది 50 సంవత్సరాల బట్టి ఉంటున్నారని తీర్మానం ఇవ్వడం నిజంగా గర్వకారణమనే చెప్పాలి. ఏది ఏమైనాప్పటికీ గిరిజనేతరులకు గిరిజన ప్రాంతంలో ఇల్లు కట్టుకోవచ్చని తీర్మానం ఇవ్వడం సరికొత్త సంచలన నిర్ణయం తీసుకున్నారనే చెప్పాలి. గిరిజనులకు గుండెకాయి అయినటువంటి 1/70 చట్టం నిర్వీర్యం చేసేందుకు ఇలా తీర్మానాల రూపంలో మట్టిలో కలిసిపోతున్నాయి అనేది వాస్తవం. మరి ఇప్పటికైనా గిరిజన సంఘాలు నాయకులు మేల్కొని హక్కులు చట్టాలు కాపాడుకుంటారా లేదా అనేది వారి విధేయతకే వదిలేయాలి. నేడు హాస్యస్పదమైన విషయం ఏమిటంటే ఈ గిరిజనేతరుడు గతంలో ప్రభుత్వ హైస్కూల్ వద్ద షాపులను అమ్మేసి ఇప్పుడు నిర్మాణం జరుగుతున్న పక్కన టీ టైం అద్దెకిచ్చి ఇంకో షాపులో టైలరింగ్ చేస్తూ ఆదాయం పొందుతున్న వ్యక్తిని పేద గిరిజనేతరుడిగా చూపించి "పూరి గుడిసెలో నివసిస్తున్నాడు" అంటూ తీర్మానాలు చూపించడం ఒక ఎత్తు అయితే సాక్షాత్తు ఐఏఎస్ అధికారి పిఓ కు సమర్పించి అక్కడ గడ్డి ఇల్లు తుఫానుకు పడిపోయిందని పిఓను బురిడీ కొట్టించడం హాస్యస్పదంగా మారింది. మరి దీనిపై కొన్ని గిరిజన సంఘాలు పలువురు నాయకులు నేరుగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు రంగం సిద్ధం చేశారని సమాచారం ఉంది. సమాచారం ఉండడమే కాదు వెళ్తున్నారట ఎందుకంటే ఈ 50 సంవత్సరాలు అనేది గడ్డి ఇల్లు కూలిపోయింది అనేది అసత్యంతో కూడినవని బయటపడింది కనుక ఇది జిల్లా అధికారులు దృష్టికి ఆధారాలతో సహా బట్టబయలు చేసేందుకు సన్నద్ధం అయ్యారు. గడ్డి ఇల్లులుకాలంచెల్లిపోయి సంవత్సరాలు కావస్తుంది మరి ఇక్కడ గడ్డి ఇల్లు ఉన్నదని సృష్టించడం కూడా గర్వించదగ్గ విషయమే....?..

**- నవతరం :హుకుంపేట (పాడేరు,( అల్లూరుజిల్లా)**

# గుమ్మడిదలలో ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

గుమ్మడిదల మున్సిపాలిటీ నవతరం :- సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి హాజరై మార్కండేయ మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, మార్కండేయ మహర్షి ధర్మనిష్ఠ, త్యాగస్వరూపం సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. యువత ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందాలని, సామాజిక ఐక్యతకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు మ్యకల యాదగిరి సభ్యులు, వెంకటేష్, బాల్ శెట్టి, వీరేష్, తాటి వెంకటేష్, రవీందర్, వీరేష్, చంద్రశేఖర్, మహేష్, సతీష్, రాము, సంఘ సభ్యులు పాల్గొన్నారు.





## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇస్నాపూర్ గ్రామ బీఆర్ఎస్ మాజీ వార్డ్ సభ్యులు, నాయకులు

### కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన : కాట శ్రీనివాస్ గౌడ్

పటాన్చెరు నియోజకవర్గం నవతరం:- ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇస్నాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన తాజా మాజీ వార్డ్ సభ్యులు నారాయణ దాసు, సంపత్ రెడ్డిలతో పాటు నాయకులు మన్నె రాఘవేందర్, కంజర్ల సాయి, వెంకటేష్ నాయక్ మరియు వారి అనుచరులతో కలిసి సుమారు 50 మంది బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ గారి సమక్షంలో ఈ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా, కాట శ్రీనివాస్ గౌడ్ గారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఓట్ల కోసమే, ఎలక్షన్ల ముందు చీరలు పంపిణీ చేస్తున్న ప్రభుత్వం

### ఎద్దేవా చేసిన మాజీ పిఏసియస్ చైర్మన్ సేరి కారి శంకర్‌రెడ్డి



పటాన్ చెరువు నవతరం :- మహిళల ఓట్లు రాబట్టడానికి మున్సిపల్ ఎలక్షన్ల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం చీరలు పంపిణీ చేస్తుందని మాజీ పిఎసి యస్, చైర్మన్ సేరికారి శంకర్ రెడ్డి అన్నారు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలకు దసరా ముందు పంపిణీ చేస్తామన్న చీరలు, ఆశ చూపి, ఇంతవరకు చీరల, ఊసే ఎత్తని ప్రభుత్వం మున్సిపల్ ఎలక్షన్ల ముందు, మహిళలకు చీరలు పంపిణీ చేయడంలో అంతర్యం ఏమిటో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలని ఆయన అన్నారు. రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇస్తామన్న 6 గ్యారంటీల ఊసే లేదు, హామీలన్నీ ఉత్తమాటలే అని మీరు ఎన్ని అబద్ధాల హామీలు ఇచ్చిన ప్రజలు మున్సిపల్ ఎలక్షన్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని, అన్నారు. నిజాలు మాట్లాడితే సీట్, పేరిట మాజీ మంత్రి హరీష్ రావు మీద తప్పుడు కేసులు బనాయించడం, ఎంతవరకు సమంజసం అని మీరు ఎన్ని కేసులు పెట్టినా కూలిపోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు, మున్సిపల్ ఎన్నికలలో బి ఆర్ ఎస్, విజయ కేతనంలో దూసుకుపోతుందని దానిని ఎవ్వరూ ఆపలేరని అన్నారు.



మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని జిన్నారం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ బాకీ కార్డును ఇంటింటికి పంపిణీ చేశారు. జంగంపేట, జిన్నారం, మంగంపేట, ఊట్ల, సోలాకపల్లి, అండూరు, రాళ్లకత్వ, శివానగర్, కోడకంచి, నెల్తూరు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు కాగితాలకే పరిమితమై, అమలులో పూర్తిగా విఫలమయ్యాయని ప్రజలకు గడపగడపకు వెళ్లి వివరించారు. గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, మహిళలకు ఆర్థిక భద్రత, యువతకు ఉద్యోగాలు, రైతులకు పూర్తి మద్దతు వంటి హామీలు ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని స్పష్టంగా తెలియజేశారు. మాటలతో అధికారంలోకి వచ్చి, చేతలతో మాత్రం ప్రజలను నిరాశపరిచిన కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని ఈ ప్రచారంలో వెల్లడైంది. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట స్పోర్ట్స్ అకాడమీ పాల సాయి కుమార్ గారు జిన్నారం వెంకటేష్ గౌడ్ గారు జిన్నారం మున్సిపల్ ఎన్నికల ఇన్‌ఛార్జ్ ఐలాపూర్ మాణిక్ యాదవ్ గారు శ్రీనివాస్ రెడ్డి గారు మండల పార్టీ అధ్యక్షులు రాజేష్ గారు వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి వెళ్లి స్థానిక ప్రజలను ఆప్యాయంగా కలుసుకుంటూ బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ కాలంలో అమలైన రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మిషన్ భగీరథ, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వంటి సంక్షేమ పథకాలు, అలాగే గ్రామాల అభివృద్ధికి చేపట్టిన చారిత్రాత్మక అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు

జిన్నారం మున్సిపాలిటీ నవతరం :- ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేసిన పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని, అభివృద్ధిలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అలాగే రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో మాటల పార్టీ అయిన కాంగ్రెస్‌ను తిరస్కరించి, అభివృద్ధిసంక్షేమాలకు ప్రతీక అయిన బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలపాలని ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఇతర ముఖ్య బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా, విజయవంతంగా ముందుకు తీసుకెళ్లారు. ప్రజల నుంచి ఈ ప్రచారానికి విస్తృతమైన మద్దతు, సానుకూల స్పందన లభించింది.



రాయసముద్రం చెరువు అభివృద్ధికి సుమారు 10.00 కోట్ల సుందరీకరణ పనులు,2.50 కోట్ల చెరువులోకి మురుగు నీరు చెరువులోకి రాకుండా డైవర్షన్ కోసం పైప్ లైన్ కొరకు నిధులు మంజూరు కాగా,భెల్ సంస్థ పనులు చేయనీయకుండా ఆపుతుంది కావున భెల్ సంస్థ ద్వారా పనులు ప్రారంభించుకునేలాగా ఒప్పించండి అని హైడ్రా కమీషనర్ని కలిసిన కార్పొరేటర్ గారు. ఈరోజు హైదరాబాద్ బుద్ధభవన్ లో ఉన్న హైడ్రా కార్యాలయంలో హైడ్రా కమీషనర్ రంగనాద్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి రామచంద్రపురం డివిజన్ ఓల్డ్ రామచంద్రపురం లో ఉన్న రాయసముద్రం చెరువు అభివృద్ధి కొరకు హెచ్ఎండిఏ ద్వారా 10.00 కోట్లు,జిహెచ్ఎంసి ద్వారా మురుగు నీటి సరఫరా కోసం 2.50 కోట్ల నిధుల మంజూరు అయ్యాయి అని భెల్ యాజమాన్యం పనులు జరగనివ్వకుండా అడ్డుపడుతుంది అని,కావున మీరు చొరవ తీసుకుని పనులు ప్రారంభించే విధంగా చూడాలి అని వినతి పత్రం అందజేసిన రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్.కమీషనర్ గారు మాట్లాడుతూ చెరువు ప్రజలందరికీ ఉపయోగకరం,భెల్ యాజమాన్యం తప్పుగా వ్యవహరిస్తూ ప్రజలకు చెరువు అందుబాటులో లేకుండా చేయడం,అలాగే చెరువు అభివృద్ధి లో అడ్డుపడటం మంచిది కాదని,త్వరలోనే చెరువు వద్ద అధికారులతో పర్యటించి,అభివృద్ధి ప్రారంభం అయ్యేలా చూస్తా అని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శశికళ యాదవ రెడ్డి,సుధాకర్ రెడ్డి,వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవజాతిలో ఒక మణిదీపం

రాని ఆపదలకే...
రూపం కట్టి వణికేవాడు
బతికుండగానే
మరణాన్ని మోసుకెళ్తాడుడ

రాని భయాలకే...
రెక్కలు కట్టించి
ఎవరూ తరుమకుండానే
పరుగులు పెట్టేవాడు ప్రతిక్షణం
తన్నుతానే చంపుకుంటాడుడకాని...



వంద...
అవమానాల
నిందల నిప్పురవ్వలు
దేహాన్ని తాకినా
ఆత్మస్థైర్యం సడలని వాడు...

వెయ్యి...
సమస్యలు సర్పాలై
బుసలు కొడుతున్నా
చాటు మాటుగా
కాటేయబోతున్నా తన
అంతఃశక్తినే నమ్మేవాడుడ

కోటి...
పిడుగులు తలపై
పడబోతున్నాయన్నా
చింతలేక చిరునవ్వుతో
స్థితప్రజ్ఞతతో ధ్యానదీక్షలో
మౌనముద్రలో మునిగేవాడు డ

చింతల్ని జయించి
చేతనను మేల్కొల్పి
మౌనంలో మహాశక్తిని
ప్రవర్తనలో మహాసత్యాన్ని
ప్రపంచానికి చూపినవాడుడ

ఆత్మవిశ్వాసమే తనకు
ఆయుధమని చాటేవాడు...
మేరు పర్వతమై
నిటారుగా నిలిచేవాడు...

గాంధీజీ ప్రబోధించిన
అహింసాత్మక నిశ్శబ్ద బలం
వివేకానందుడందించిన
అగ్నిలాంటి ఆత్మవిశ్వాసం
ఏకమై ఒక లోకమైనవాడే...

రేపు కాలానికి మార్గదర్శి,
ఈ మానవజాతికి
ఒక సజీవ మణిదీపండ

**రచన: కవి రత్న, సాహిత్య ధీర**
**సహస్ర కవి భూషణ్‌పోలయ్య కూకట్లపల్లి**
**అత్తాపూర్, హైదరాబాద్**



## శ్రీ శక్తి భవనానికి వాటర్ కూలర్ వితరణ

### మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నం శెట్టి ఉదయ్ కుమార్

గుమ్మడిదల మున్సిపాలిటీ నవతరం:- మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుమ్మడిదల శ్రీ శక్తి భవనంలో మహిళల సౌకర్యార్థం వాటర్ కూలర్ ఏర్పాటు చేశారు. గుమ్మడిదల మున్సిపాలిటీకి చెందిన మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ మున్సిపాలిటీతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుంచి శ్రీ శక్తి భవనానికి వచ్చే మహిళలకు ఉపయోగపడే విధంగా ఈ వాటర్ కూలర్‌ను అందజేశారు. తన తల్లి చెన్నంశెట్టి నాగలక్ష్మి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల ప్రాంతానికి చెందిన మహిళలు పాల్గొన్నారు.



**భాజపా జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి ఎమ్మెల్సీ శ్రీ అంజి రెడ్డి గారి సమక్షంలో భారీ చేరికలు**

జన్నారం మున్సిపాలిటీ నవతరం :- రాజేందర్ రెడ్డి, చిత్తారి యాదవ్, ముత్యాలు యాదవ్, మహేష్ యాదవ్, వడ్ల రామ్మూర్తి, ఎందని శ్రీనివాస్, హలో ఎక్కడ పర్వతాలు, ఇంకా 30 మంది కార్యకర్తలు చేరినారు. జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాపరెడ్డి, సీనియర్ నాయకులు కే నర్సింగ్ రావు, మండల అధ్యక్షులు కే జగన్ రెడ్డి, మహేష్ యాదవ్, పల్నాటి శ్రీనివాస్, మున్ని నరసింహులు, అంజి, ప్రవీణ్, పాల్గొన్నారు

# ఘనంగా సంక్రాంతి వేడుకలు, సంబురాలు





హైదరాబాద్, నవతరం: భారతదేశంలో సంక్రాంతి అత్యంత ప్రాచీనమైన, ప్రకృతి ఆధారితమైన ముఖ్యమైన పండుగలలో ఒకటి. సూర్యుడు ధనుస్సు రాశి నుండి మకర రాశిలో ప్రవేశించే పవిత్ర సందర్భాన్ని మకర సంక్రాంతిగా పిలుస్తారు. ఈ రోజునుంచి సూర్యుడు ఉత్తర దిశగా ప్రయాణం ప్రారంభిస్తాడని (ఉత్తరాయణం) నమ్మకం ఉండటంతో, ఈ కాలాన్ని శుభకరంగా భావిస్తారు. సంక్రాంతి ప్రధానంగా వ్యవసాయ పండుగ. నెలల తరబడి కష్టపడి సాగు చేసిన పంటలు కోతకు సిద్ధమవడంతో రైతుల ఇళ్లలో ఆనందం వెల్లివిరుస్తుంది. ధాన్యాలు, పప్పులు, చెరుకు వంటి పంటలు సమృద్ధిగా చేతికి రావడంతో, రైతులు ప్రకృతి మాతకు, సూర్య భగవానునికి కృతజ్ఞతలు తెలుపుతూ పూజలు చేస్తారు. పాడి పంటలతో ఇంటి ముందర కలశాలు పెట్టి పుష్యలక్ష్మికి స్వాగతం పలుకుతూ ఈ కార్యక్రమం ను కాంట్రిబ్యూషన్. మాలతీ & మాధురి. ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు సాధారణంగా మూడు రోజుల పాటు ఘనంగా జరుగుతాయి. భోగి రోజున పాత వస్తువులను తొలగించి, భోగి మంటలు వేస్తారు. ఇది పాత అలవాట్లు, కష్టాలు వదిలి కొత్త జీవనానికి స్వాగతం పలికే సూచకంగా భావిస్తారు. మకర సంక్రాంతి నాడు ప్రధాన పూజలు జరుగుతాయి. గృహాలను రంగవల్లులతో అలంకరించి, గుమ్మడికాయలు, పూలతో ద్వారాలను శోభాయమానం చేస్తారు. నువ్వులు, బెల్లం, బియ్యం, పప్పులతో చేసిన పిండివంటలు తయారు చేసి, కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా పండుగ జరుపుకుంటారు. కనుమ రోజున పశువులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తారు. ఎద్దులు, ఆవులను స్నానం చేయించి అలంకరించి, వ్యవసాయానికి తోడ్పడిన వాటికి కృతజ్ఞతలు తెలుపుతారు. ఈ మూడు రోజుల పాటు ప్రజలు నూతన వస్త్రాలు ధరించి, బంధుమిత్రులను కలుసుకొని, పల్లె వాతావరణంలో పండుగ ఉత్సాహాన్ని ఆస్వాదిస్తారు. పల్లెల్లో గాలిపటాల పండుగ, కోడి పందాలు, హరిదాసుల పాటలు వంటి సంప్రదాయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. సంక్రాంతి అనేది కేవలం పండుగ మాత్రమే కాకుండా, మనిషిప్రకృతి మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసే మహోత్సవం. కష్టానికి ఫలితం లభించిన ఆనందాన్ని పంచుకుంటూ, ఐక్యత, ఆనందం, కృతజ్ఞత భావాలను పెంపొందించే పండుగగా సంక్రాంతి భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. ఈ కార్యక్రమం లో కాంట్రిబ్యూషన్. మాలతీ & మాధురి పాల్గొన్నారు.

# ఇంటి వద్దే సైబరాబాద్ పోలీసుల ఎఫ్ఐఆర్

### సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., అభినందన
### ప్రత్యేక కేసుల్లో ఇంటి వద్దే ఎఫ్ఐఆర్



దుండిగల్ ఇన్ స్పెక్టర్ పి. సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. 21.01.2026 ఉదయం 10 గంటలకు దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాగిళ్ళపూర్, గ్రీన్ వుడ్స్ విల్లా లో మంగళవారం రాత్రి దొంగతనం జరిగిందని ఫిర్యాదిదారుడు తుమ్మలపల్లి నాగేందర్ కృష్ణ చైతన్య పోలీసులకు సమాచారం అందించారు. తను కుటుంబసమేతంగా సంక్రాంతి పండుగకి విజయవాడ వెళ్లి తిరిగి నిన్న రాత్రి 20వ తేదీ రాత్రి ఇంటికి వచ్చి చూడగా తన ఇంటి వెనుక డోర్ పగులగొట్టి ఉంది. బీరువా లాకరు తెరిచి ఉంది. బీరువాలో చెక్ రెండు కేజీల వెండి, 10 గ్రాముల బంగారం, రూ. 5 వేల నగదు చోరీ జరిగిందని గుర్తించి డయల్ 100 లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న వెంటనే దుండిగల్ డీఐ ఎం. బాల్ రెడ్డి, సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని ఫిర్యాదుదారుని ఇంటి వద్దే ఫిర్యాదు స్వీకరించి, జతీ.అశీ 56/2026 ఖ/సా 331(4)305 బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ కాపీని ఫిర్యదీదారుడుకి ఎస్ఐ రామ్మోహన్ అందజేశారు. తాను సొత్తు పోయిందన్న బాధలో ఉన్నప్పటికీ పోలీసులు సకాలంలో స్పందించి ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం పట్ల ఫిర్యాదుదారుడు హర్షం వ్యక్తం చేశారు.

**సీపీ అభినందన..**

దుండిగల్ ఇన్ స్పెక్టర్ పి. సతీష్, సిబ్బందిని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., అభినందించారు. ఏదైనా నేరం జరిగిన వెంటనే బాధితులు ఫోన్ ద్వారా లేదా మౌఖికంగా సమాచారం అందిస్తే, సంబంధిత పోలీస్ అధికారి బాధితుడి నివాసానికి, సంఘటన స్థలానికి లేదా బాధితుడు చికిత్స పొందుతున్న ఆసుపత్రికి చేరుకుని ఫిర్యాదు స్వీకరిస్తారు. అనంతరం ఎస్ఐఆర్ నమోదు చేసి, దాని ప్రతిని బాధితులకు వారి ఇంటి వద్దే అందజేస్తారన్నారు. వివిధ కేసుల్లో బాధితులైన మహిళలు, చిన్నారులు ఇకపై పోలీస్ స్టేషన్ కు వెళ్లకుండానే, వారి ఇంటి వద్దే ఎఫ్ఎఆర్ నమోదు చేసే విధానాన్ని పోలీస్ శాఖ అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. మహిళలు, పిల్లలపై జరిగే నేరాలు, శారీరక దాడులు, ఆస్తి వివాదాలు, పోక్సో చట్టం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహాల నిషేధ చట్టం, దొంగతనం, చైన్ స్నాచింగ్, దోపిడీ, రాబరీ, డకాయిటీ, ర్యాగింగ్ నిరోధక చట్టం కింద నమోదయ్యే కేసుల్లో ఈ విధానం అమలులో ఉంటుందన్నారు. సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలో ఈ కొత్త స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ) అమల్లో ఉంటుందన్నారు. బాధితుల గౌరవం, హక్కులను కాపాడుతూ వృత్తి పరమైన సేవలు అందించడమే లక్ష్యమని అని ఆయన పేర్కొన్నారు. ఈ కొత్త విధానం బాధితులకు అదనపు మానసిక ఒత్తిడి, భయం, ట్రామా తప్పించడానికి రూపొందించబడిందన్నారు. బాధితులు లేదా వారి తరపున ఎవరైనా 100 లేదా 112 అత్యవసర నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇస్తే సరిపోతుంది. వెంటనే సంబంధిత పోలీసులు (లేదా జీరో ఎఫ్ఐఆర్ సందర్భంలో ఏ పోలీసు అధికారి అయినా) బాధితుల వద్దకు చేరుకుని ఫిర్యాదు రాసుకుంటారు. బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 180 మరియు 183 ప్రకారం బాధితుల వాంగ్మూలాలు (స్టేట్‌మెంట్లు) అక్కడే నమోదు చేస్తారు. అదే సమయంలో క్రైమ్ సీన్‌ను సురక్షితం చేసి, ఆధారాలు సేకరిస్తారు. ఎఫ్ఐఆర్ నమోదు అయిన వెంటనే దాని కాపీని బాధితులకు లేదా ఫిర్యాదుదారుకు అక్కడే అందజేస్తారు.

# మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

### జూబిలీ హిల్స్, బంజారా హిల్స్ లో పర్యటించిన ఎండీ
### క్షేత్ర స్థాయిలో పైప్ లైన్ నిర్మాణం పనులు పరిశీలన



హైదరాబాద్, నవతరం: జలమండలి ఓ అండ్ ఎం డివిజన్-6 పరిధి.. జూబ్లీ హిల్స్, బంజారా హిల్స్ పరిధిలో సమస్యాత్మకమైన ప్రాంతాలను ఎండీ అశోక్ రెడ్డి పరిశీలించారు. మొదటగా జూబ్లీ హిల్స్ రోడ్ నెం.36 పోలీస్టేషన్ ప్రాంతంలో సరియైన సీవరేజ్ అవుట్ లెట్ సరిగ్గా లేని కారణంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.. దీంతో జలమండలి కొత్త 300 మిమీ డయా సీవరేజ్ పైప్ లైన్ నిర్మాణ పనులు చేపట్టింది. ఈ నేపథ్యంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఈ ప్రాంతంలో సీవరేజ్ పైప్ విస్తరణ పనులు పరిశీలించారు. ఏళ్లనాటి సీవరేజ్ లైన్లు, రోడ్డుకింద పూడుకుపోయినట్టు, దీంతో మట్టి, చెత్త చేరి సీవరేజ్ సాఫీగా చేరకుండా.. ఓవర్ ఫ్లో అవుతున్నట్టు అధికారులు ఎండీకి వివరించారు. అలాగే ఈ ప్రాంతంలో భూగర్భంలో షీట్ రాక్‌ను కట్ చేయాల్సి ఉండటంతో పైప్ నిర్మాణ పనులు నెమ్మదిగా కొనసాగుతున్నాయని అధికారులు చెప్పారు. శాశ్వత పరిష్కారం కోసం పనులు వేగవంతం చేసి , తాత్కాలికంగా సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఎండీ సూచించారు. అనంతరం బంజారాహిల్స్ రోడ్ నెం.12 వద్ద 450 మిమీ డయా సీవరేజ్ పైప్ లైన్ నిర్మాణ పనులు పరిశీలించి శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని ఎండీ సూచించారు. రోడ్డు నెంబర్ 12 సితార గ్రాండ్ నుంచి విరించి ఆసుపత్రి వరకు ఉన్న సీవరేజ్ లైన్ ముప్పై ఏళ్ల నాటిది కావడంతో.. ఫ్లో పెరిగి తరుచూ 2 కిలోమీటర్ల మేరకు మురుగు పారేది. దీంతో ఈ ప్రాంతంలో సీవరేజ్ లైన్లను డీ-సిల్టింగ్ చేసి తాత్కాలికంగా సమస్యలని పరిష్కరించేవారు. శాశ్వత పరిష్కారంగా పైప్ లైన్ పునర్నిర్మాణం చేయాలని ఎండీ అశోక్ రెడీ అధికారులను ఆదేశించారు. పనులను వేగవంతం చేసేందుకు అదనపు సిబ్బంది.. యంత్రాలతో నెలలోపు ఈ పనులను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. పని ప్రాంతాల్లో భద్రతా నిబంధనలను పాటిస్తూ అవసరమైన నాణ్యత ప్రమాణాలను పాటించాలని అధికారులకు ఎండీ ఆదేశించారు. పైప్‌లైన్ నిర్మాణం పనులు పూర్తికాగానే రోడ్డు పునరుద్ధరణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీజీఎం ప్రభు, జీఎం ఇతర అధికారులు పాల్గొన్నారు.



## తెలంగాణలో 6 వేల కోట్లతో
# రియాక్టర్ విద్యుత్ ప్లాంట్!

హైదరాబాద్, జనవరి 21, నవతరం: క్లీన్ ఎనర్జీ రంగంలో తెలం గాణ మరో ముందడుగు వేసింది. రూ.6 వేల కోట్ల పెట్టుబడితో స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ ఆధారిత విద్యుత్ ప్రాజెక్ట్ అభివృద్ధికి స్లోవాకియాకు చెందిన న్యూక్లర్ ప్రొడక్ట్స్ సంస్థ ముందుకు వచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆ సంస్థ ఎక్స్ ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ ఈఓఐ,సమర్పించింది. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక2026 సమావేశాల సందర్భంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సంస్థ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐక్యూ క్యాపిటల్ గ్రూప్ ఛైర్మన్ డా. జాన్ బాబిక్, గ్రూప్ సీఈఓ , డైరెక్టర్ అనిల్ కుమార్ బావిసెట్టి, గ్రీన్ హౌస్ ఎన్విరో సీఈఓ , డైరెక్టర్ మొలుగు శ్రీపాల్ రెడ్డి, స్లోవాక్ రిపబ్లిక్ కాన్సుల్ మాటుస్ జెమెస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందన్నారు. 2047 నాటికి నెట్‌జీరో అభివృద్ధి లక్ష్యాన్ని సాధించడంలో సుస్థిర అభివృద్ధే తెలంగాణకు ప్రధానమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. స్లోవాకియాకు చెందిన ఐక్యూ క్యాపిటల్ , భారత్ కు చెందిన గ్రీన్ హౌస్ ఎన్విరో సంయుక్త భాగస్వామ్యంలో న్యూక్లర్ ప్రొడక్ట్స్ సంస్థ ఏర్పడిం దని.. గరిష్ఠంగా 300 మెగావాట్ల సామర్థ్యంతో తెలంగాణ లో కొత్త విద్యుత్ ప్రాజెక్ట్ ను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తోం దని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ మొత్తం పెట్టుబడి విలువ 600 మిలియన్ యూరోలు సుమారు రూ.6,000 కోట్లు అని వెల్లడించారు.



# జలమండలిలో 26 మంది మేనేజర్లకు డీజీఎంగా పదోన్నతి

హైదరాబాద్, నవతరం: జలమండలిలోని పలు విభాగాల పరిధిలో మేనేజర్ లుగా పనిచేస్తున్న 26 మందికి డీజీఎంలుగా పదోన్నతి కల్పించారు. వీరికి ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జలమండలి ఎండీ అశోక్ రెడ్డి తో పాటు ఈడీ మయాంక్ మిట్టల్ హాజరయ్యారు. వారికి నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎండీ మాట్లాడుతూ.. పదోన్నతులు పొందిన వారంతా.. బోర్డుకు ఎలాంటి మచ్చ రాకుండా పని చేయాలని సూచించారు. ప్రమోషన్లు పొందిన వారు ప్రజలకు మంచి సేవలందించి, బోర్డు అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, పీఅండ్ఏ సీజీఎం సురేష్, జలమండలి ఇంజినీర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**సూరారం కాలనీ లో వీధి కుక్కల స్వైర విహారం... సూరారం మార్కెట్ మసీదు ప్రక్క గల్లీ లో వీది కుక్కల దాడి.. ఐదేళ్ల బాలుడిని గాయపరిచిన వీధి కుక్కలు... గాయపడిన బాలుడిని చికిత్స కోసం ఆస్పత్రికి స్ధానికులు తరలించారు.**

**- నవతరం, సూరారం**



## రేషన్‌ను అస్తవ్యస్థం చేస్తే చర్యలు ఖాయం
### ::: పౌర సరఫరాల శాఖ
### ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్



హైదరాబాద్, నవతరం: చౌక దుకాణాల ను ఇష్టా రాజ్యశీ గా నిర్వహిస్తే..క్రమ శిక్షణ చర్యలు తీసుకోవడమే గాక,అవసరం ఐతే కేసులు నమోదు కు కూడా వెనుకాడబోమని పౌర సరఫరా శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.బుధవారం నాడు ఆయన మునుగోడు లో మాట్లాడుతూ.. కార్డు దారులను వి ఐ పి లు గా ఎరిగణించాలని సూచించారు.సమయ పాలన పట్ల నిర్లక్ష్యం గా ఉంటే.. ఫిర్యాదులకు ఆస్కారం కలుగుతుందన్నారు.ప్రజా పంపిణీ వ్యవస్థ ను బాధ్యతాయుతంగా నిర్వహిస్తే.. ప్రజల ఆదరణ పెరుగుతుందని రఘునందన్ స్పష్టం చేశారు. ఇష్టారాజ్యం గా నిర్వహిస్తే,డీలర్ షిప్ రద్దు కు సిఫారసు చేసే పరిస్థితి కి ఆస్కారం కలుగుతుందన్నారు.డీలర్ లు కూడా చిన్న చిన్న పొరపాట్లకు అవకాశం లేకుండా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని రఘునందన్ స్పష్టం చేశారు. రత్తిపల్లి గ్రామ "రేషన్" పై.. సమగ్ర నివేదికను రూపొందించి సమర్పించనునట్టు తెలిపారు.

# మౌలిక వసతుల ప్రాజెక్టులకు ప్రభుత్వ అనుమతులు

## హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (HMDA) ప్రకటన

భాగ్యనగరం, నవతరం: హైదరాబాద్ నగరంలో పట్టణ రవాణా సౌలభ్యాన్ని మెరుగుపరచడం, ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, నగర దీర్ఘకాలిక అభివృద్ధికి తోడ్పడే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా పలు కీలక మౌలిక వసతుల అభివృద్ధి పనులను ప్రారంభించింది. ప్రాంతీయ మరియు అంతర్గత నగర కనెక్టివిటీని గణనీయంగా బలోపేతం చేసే కొన్ని ప్రతిష్టాత్మక (ఫ్లాగ్‌షిప్) ప్రాజెక్టులకు పరిపాలనా అనుమతులు మంజూరయ్యాయి.

**1. బుద్వేల్‌లో ప్రపంచ స్థాయి ట్రంపెట్ ఇంటర్‌చేంజ్**

రేడియల్ రోడ్2ను అవుటర్ రింగ్ రోడ్ (ా==)తో కిలోమీటర్ 143.000 వద్ద కలిపే కొత్త ట్రంపెట్ ఇంటర్‌చేంజ్ నిర్మాణానికి, బుద్వేల్ లేఅవుట్‌తో అనుసంధానం చేస్తూ, ప్రస్తుత రాజేంద్రనగర్ ఇంటర్‌చేంజ్ అభివృద్ధితో కలిపి ప్రభుత్వం పరిపాలనా అనుమతి మంజూరు చేసింది. ఇందుకు సంబంధించి G.O.Rt.No.59, MA Ê UD (Plg.I(I)), తేదీ: 16.01.2026 జారీ చేయబడింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (ణూ=) పూర్తయ్యింది మరియు ప్రస్తుతం టెండర్ దశలో ఉంది. అంతర్జాతీయ ప్రమాణాలతో రూపకల్పన చేసిన ఈ ఇంటర్‌చేంజ్ హైదరాబాద్‌కు ఒక ప్రతీకాత్మక ద్వారంగా (ల్యాండ్‌మార్క్ గేట్‌వే) మారనుంది. ఇది బుద్వేల్ లేఅవుట్‌తో పాటు రాబోయే మూసీ నది రివర్‌ఫ్రంట్ మౌలిక వసతులకు నిరంతర, బహుముఖ కనెక్టివిటీని అందిస్తుంది. ఈ ఇంటర్‌చేంజ్ ద్వారా రేడియల్ రోడ్2, ORR గచ్చిబౌలి, ORR శంషాబాద్‌రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం మరియు బుద్వేల్ మధ్య ట్రాఫిక్ సాఫీగా ప్రవహించడంతో పాటు ట్రాఫిక్ రద్దీ తగ్గి ప్రాంతీయ రవాణా సౌలభ్యం మెరుగుపడుతుంది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.488 కోట్లు కాగా, ఎవీణూా అంతర్గత నిధులు (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాండ్లు) ద్వారా నిధులు సమకూర్చబడతాయి.

**2. ఎలివేటెడ్ కారిడార్** III : ICCC **నుండి శిల్పా లేఅవుట్ వరకు**

ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం పట్టణ కనెక్టివిటీ మరియు ట్రాఫిక్ ప్రవాహాన్ని మెరుగుపరచేందుకు రెండు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాన్ని ప్రారంభించింది. అవి: ప్యారడైస్ జంక్షన్ నుండి షామీర్పేట్ సమీపంలోని ORR జంక్షన్ వరకు రాజీవ్ రహదారి (స్టేట్ హైవే01) పై ఎలివేటెడ్ కారిడార్ ప్యారడైస్ జంక్షన్ నుండి డెయిరీ ఫామ్ రోడ్ వరకు చీఎ44 పై ఎలివేటెడ్ కారిడార్ ఇంకొక ప్రధాన కార్యక్రమంగా, బంజారాహిల్స్‌లోని ×జజజ నుండి శిల్పా లేఅవుట్ వరకు ఎలివేటెడ్ కారిడార్ III అభివృద్ధిని ప్రభుత్వం ప్రారంభించింది. ఇది గచ్చిబౌలి వద్ద ా==కు నేరుగా, సిగ్నల్ లేని కనెక్టివిటీని అందిస్తుంది. ఈ ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం రూ.1,656 కోట్లు.

**ఈ ప్రాజెక్టు రెండు దశల్లో అమలవుతుంది**

దశI: ఫిల్మ్‌నగర్ నుండి శిల్పా లేఅవుట్ వరకు 5.00 కి.మీ

దశII: ICCC టవర్ నుండి హకీంపేట్ కుంట వరకు 4.00 కి.మీ

ఈ ఎలివేటెడ్ కారిడార్ బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, నార్నె రోడ్, ITC కోహెనూర్ రోడ్, టీహబ్, శిల్పా లేఅవుట్ వంటి కీలక ప్రాంతాలను అనుసంధానిస్తూ రైడర్గ్‌హైటెక్ సిటీ ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీని గణనీయంగా తగ్గిస్తుంది. ఇది మెహదీపట్నంగచ్చిబౌలి మధ్య ఉన్న ప్రస్తుత రేడియల్ రోడ్డుకు ప్రత్యామ్నాయ సమాంతర మార్గంగా పనిచేసి, ట్రాఫిక్ సంఘర్షణలను తగ్గించి, రోడ్డు భద్రతను పెంపొందించి, పట్టణ కనెక్టివిటీని బలోపేతం చేస్తుంది. ఈ ప్రాజెక్టులో 4 లేన్ మరియు 6 లేన్ ఏర్పాట్ల కలయికతో, భూమి స్థాయిలో మరియు ఎలివేటెడ్ భాగాలు ఉంటాయి. రోడ్ నం.82 (ఫిల్మ్‌నగర్), నార్నె రోడ్, రోడ్ నం.52, ITC కోహెనూర్ రోడ్, టీహబ్ జంక్షన్, ఔరో రియాల్టీ జంక్షన్‌ల వద్ద మొత్తం ఆరు ప్రవేశనిష్క్రమణ (ఎంట్రీ & ఎగ్జిట్) పాయింట్లు ప్రతిపాదించబడ్డాయి. ఈ మార్గంలో సుమారు 1.00 కి.మీ (చైనేజ్ 700 నుండి 1700 వరకు) హైదరాబాద్ జిల్లాలో రక్షణ శాఖకు చెందిన భూమి గుండా వెళ్తున్నట్లు గుర్తించబడింది. అందుకు అవసరమైన పనుల అనుమతి మరియు క్లియరెన్సుల కోసం దరఖాస్తు చేయబడింది. ఈ ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టును కూడా ఎవీణూా అంతర్గత నిధులు (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాండ్లు) ద్వారా చేపడతారు.

3. ఎంసీజీఐటీ వద్ద శంకర్‌పల్లి రోడ్ నుండి మణికొండ వరకు పైప్‌లైన్ రోడ్ విస్తరణ మరియు బలోపేతం (చీూజ× జంక్షన్ అభివృద్ధితో సహా)

కోకాపేట్, మణికొండ, గండిపేట, పుప్పల్గూడ, నర్సింగి తదితర పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించాలన్న తెలంగాణ ప్రభుత్వ దృక్పథంలో భాగంగా, HGCL సంస్థ శంకర్‌పల్లి రోడ్‌లోని MGIT వద్ద నుండి మణికొండ వరకు 3.57 కి.మీ పొడవున పైప్‌లైన్ రోడ్ అభివృద్ధి పనులను చేపట్టింది.

ఈ పనులకు రూ.110.00 కోట్లతో ప్రభుత్వం పరిపాలనా అనుమతి మంజూరు చేసింది (G.O.Rt.No:71, MAÊUD Plg.I(1) విభాగం, తేదీ: 19.01.2026). ప్రతిపాదిత అభివృద్ధిలో 10 మీటర్ల మిడియన్‌తో 6 లేన్ రహదారి నిర్మాణం (హెరిటేజ్ చానల్ కోసం), రహదారి రెండు వైపులా డ్రెయిన్‌కమ్‌ఫుట్‌పాత్, కల్వర్టులు, చిన్న వంతెనలు, జంక్షన్ అభివృద్ధి మరియు ల్యాండ్‌స్కేపింగ్ పనులు ఉంటాయి.

త్వరలో ఈప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారమ్‌లో టెండర్లు ఆహ్వానించబడతాయి.

**4. నానక్రామ్‌గూడ నుండి గచ్చిబౌలి వరకు ORR ఎడమ వైపు ప్రధాన రహదారి విస్తరణ**

నానక్రామ్‌గూడ నుండి గచ్చిబౌలి వరకు అవుటర్ రింగ్ రోడ్ ప్రధాన రహదారి (సర్వీస్ రోడ్లు లేకుండా 3+3 లేన్‌లు) 75 మీటర్ల రైట్ ఆఫ్ వేత్ (=ాౖ)తో నిర్మించబడింది. గచ్చిబౌలి జంక్షన్ వద్ద GHMC నిర్మించిన కొండాపూర్ మరియు శిల్పా లేఅవుట్ వైపు వెళ్లే రెండు ఫ్లైఓవర్ల అప్రోచ్ ర్యాంపులు ప్రస్తుత రహదారికి ఇరువైపులా ఉండటంతో ట్రాఫిక్ బాటిల్‌నెక్ ఏర్పడుతోంది. దీనివల్ల నానక్రామ్‌గూడ వరకు ట్రాఫిక్ రద్దీ కొనసాగుతోంది. ఈ పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఫ్లైఓవర్ల సమీపంలో రద్దీ తగ్గించేందుకు, నానక్రామ్‌గూడ నుండి గచ్చిబౌలి వరకు ORR ఎడమ వైపు ప్రధాన రహదారిని మూడు లేన్‌ల నుంచి నాలుగు లేన్‌లకు విస్తరించాలని HGCL ప్రతిపాదించింది.

ఈ పనులకు ప్రభుత్వం రూ.26.50 కోట్లతో పరిపాలనా అనుమతి మంజూరు చేసింది (G.O.Rt.No:69, MAÊUD Plg.I(1) విభాగం, తేదీ: 19.01.2026). ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎ+జూ ద్వారా 27.01.2026న ఈప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారమ్‌లో టెండర్లు ఆహ్వానించబడతాయి. టెండర్ దాఖలు చివరి తేదీ: 09.02.2026.

# జగద్గిరిగుట్టలో ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

## ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్









కుత్బుల్లాపూర్, నవతరం: జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్ట కొండపైగల శివ మార్కండేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన మార్కండేయ జయంతి వేడుకల కార్యక్రమానికి దేవాలయ ముఖ్య సలహాదారులు & డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్ ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి మార్కండేయుడికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అచంచలమైన విశ్వాసం, ధైర్యం, ధర్మనిష్ఠతో యమునికే ఎదురు నిలిచి అమరత్వాన్ని పొందిన ఆదర్శ పురుషుడు మార్కండేయడని, స్వామివారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, దేవాలయ కమిటీ సభ్యులు బేతి గోపాల్, ఎర్వ శంకరయ్య, జనార్ధన్, దత్తాత్రేయ, ప్రభాకర్, ప్రవీణ్, రమేష్, రవి, రాములు, రాజు, రాము, మహేష్, దత్తు, ఎల్లయ్య, రాజకుమార్, మహిళా నాయకురాలు ఇందిరాగౌడ్, సీనియర్ నాయకులు విఠల్, దాసు, మల్లేష్ గౌడ్, జైహింద్, రాజు, పాపులు గౌడ్, అంజయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి జాతరను జయప్రదం చేయాలి

## బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్





కుత్బుల్లాపూర్, నవతరం: జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్టపై కొలువున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం 55వ బ్రహ్మోత్సవ ఏర్పాట్లను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... నేటి నుంచి మూడు రోజుల పాటు అద్వితీయంగా నిర్వహించే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయడంతో పాటు స్వామివారి కృపాకటాక్షాలు పొందాలన్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈనెల బ్రహ్మోత్సవాలలో భాగంగా 23న నిర్వహించనున్న శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, దేవాలయ కమిటీ డైరెక్టర్లు వేణు గౌడ్, రవీందర్, సంజీవ్ రెడ్డి, బుచ్చిరెడ్డి, రాజు, మహిళా నాయకురాలు ఇందిరాగౌడ్, సీనియర్ నాయకులు విఠల్, దాసు, మల్లేష్ గౌడ్, జైహింద్, రాజు, పాపులు గౌడ్, అంజయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# వైద్యుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి



కూకట్పల్లి, నవతరం: కూకట్పల్లి వివేకానంద నగర్ కాలనీలో గల మన హాస్పిటల్లో సరైన వైద్యం అందక బుధవారం ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాలకు వెళితే .. వెంకటేశ్వర నగర్ కు చెందిన నందిని వెంకన్న(63) ఉదయం 7 గంటల ప్రాంతంలో చాతి నొప్పితో బాధపడుతూ మన హాస్పిటల్ కి వెళ్ళాడు. అక్కడ డ్యూటీలో ఉన్న ఓ డాక్టర్ పలు పరీక్షలు చేసిన అనంతరం రిపోర్టులను పరిశీలించి ఒక మాత్ర వేసుకొని, సాయంత్రం కార్డియాలజిస్ట్ అందుబాటులో ఉంటాదాని, సంప్రదించాలని సూచించాడు. అయితే డాక్టర్ సలహా మేరకు వెంకటేశం ఇంటికి వెళ్లిపోయాడు. ఆ తర్వాత తిరిగి చాతినొప్పి అధికమవడంతో మరో మారు ఆసుపత్రికి వెళ్లే లోపు మార్గమధ్యలో వెంకటేశం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానికులు, వెంకటేశం బంధువులు మృతదేహాన్ని మన హాస్పిటల్ ముందు ఉంచి నిరసన వ్యక్తం చేశారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే వెంకటేశం మృతి చెందినట్లు ఆరోపిస్తూ ఆందోళన చేశారు . విషయం తెలుసుకున్న కూకట్ పల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటుచేసుకోకుండా బందోబస్తు నిర్వహించారు. ఆస్పత్రి నిర్వాహకులు, డాక్టర్ రామకృష్ణా రెడ్డి చేరుకొని మృతికి గల కారణాలను మృతుని బంధువులు, స్థానిక నేతలకు వివరించగా వారు ఆందోళన విరమించి మృతదేహాన్ని తీసుకొని ఇంటికి వెళ్లిపోయారు. అయితే మన హాస్పిటల్ లో ని డాక్టర్లు , సిబ్బంది నిర్లక్ష్యంతో సరైన వైద్యం అందక గతంలో పలువురు మృతి చెందినట్లు స్థానికులు ఆరోపించారు.




# రహదారి భద్రత.. అందరి బాధ్యత

## సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ x సాయిమనోహార్

కూకట్పల్లి, నవతరం: వాహన చోధకులు రహదారి నియమ నిబంధనాలు పాటిస్తూ నిదానమే ప్రధానంగా ముందుకు సాగాలని సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ × సాయిమనోహార్ అన్నారు. రహదారి భద్రత మాసోత్సవాన్ని పురస్కరించుకుని ఆరైవ్ ఆలైవ్‌లో భాగంగా అవుట్‌రీచ్ కార్యక్రమాన్ని ఈరోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒక క్షణం నిర్లక్ష్యం ప్రాణాంతకంగా మారుతోందన్నారు. వాహన దారులు ఖచ్చితమైన నియమ నిబంధనలు పాటించాలన్నారు. అధిక వేగం, ఒవర్‌టేకింగ్, డ్రైవ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ వినియోగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి మానవ తప్పిదాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్, వాడకం ప్రాణ రక్షణకు కవచం లాంటివని..వీటిని నిర్లక్ష్యం చేయరాదన్నారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నియమాలను అతిక్రమించకుండా, కుటుంబాల భవిష్యత్తును దష్టిలో ఉంచుకొని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు. రహదారి భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని ప్రతి పౌరుడు ఇందులో భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ అవగహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ హన్మంత్‌రావు, ఏసీపీ చంద్రశేఖర్‌రెడ్డితోపాటు వివిధ పోలీస్ ట్రాఫిక్ స్టేషన్‌లకు చెందిన ఇన్ స్పెక్టర్లు పాల్గొన్నారు.



# మాదాపూర్ పీఎస్ పరిధిలో అరైవ్ - అలైవ్

హైదరాబాద్, నవతరం: మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్ భద్రత మాసోత్సవాల్లో భాగంగా "అరైవ్అలైవ్" కార్యక్రమాన్ని నిర్వహించారు. మాదాపూర్ ఏసీపీ శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై, రోడ్డుపై ప్రయాణించే పౌరులు తప్పనిసరిగా పాటించాల్సిన రోడ్ భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ప్రతీ పౌరుడు ట్రాఫిక్ నియమాలను తుచా తప్పకుండా పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు. ప్రతీఒక్కరూ సురక్షితంగా ప్రయాణించి సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని ఆకాంక్షించారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, హెల్మెట్ ధరించకపోవడం వంటి నిర్లక్ష్యపు చర్యలే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయని స్పష్టం చేశారు. అలాగే హెల్మెట్ ధరించినా దాని బెల్ట్‌ను సరిగా పెట్టుకోకపోవడం వల్ల కూడా ప్రమాదాలు జరుగుతున్నాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ ఇన్ స్పెక్టర్ కృష్ణ మోహన్, మాదాపూర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ విజయ్ నాయక్, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కటోరా హౌజ్ పునరుద్ధరణకు పూర్తి సహకారం

**::: క్షేత్రస్థాయిలో పరిశీలించిన హైడ్రా కమిషనర్**





హైదరాబాద్, నవతరం:గోల్కొండ కోట ప్రాంగణంలో చారిత్రక కటోరా హౌజ్ పరిరక్షణకు హైడ్రా పూర్తి సహకారం అందిస్తుందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న ఈ నీటి వనరును కాపాడేందుకు నిర్మాణ్ ఎన్జీవో ముందుకు రావడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. కేంద్ర ఆర్కియాలజీ శాఖ సంరక్షణలో ఉన్న ఈ చెరువును హైడ్రా కమిషనర్ బుధవారం సందర్శించారు. కటోరా హౌజ్‌కు పూర్వవైభవం తెచ్చేందుకు సహకరించాలని కోరిన నేపథ్యంలో హైడ్రా కమిషనర్ పరిశీలించారు. ఈ నీటి వనరును కాపాడేందుకు తీసుకుంటున్న చర్యలను హైడ్రా కమిషనర్‌కు నిర్మాణ్ ఎన్జీవో తరఫున పనులు పర్యవేక్షిస్తున్న కల్పనా రమేష్, ఆర్కియాలజీ విభాగం అధికారులు తెలిపారు. నీటి ట్యాంక్‌లో చెత్త వేయడానికి వీలు లేకుండా ఎత్తయిన ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు.. చుట్టూ పాత్‌వే అభివృద్ధి చేయాలని భావిస్తున్నామన్నారు. ఈ చారిత్రక నీటి వనరులోంచే వేసిన మురుగునీటి పైపు లైనుకు ప్రత్యామ్నాయం చూపేందుకు సహకరించాలని హైడ్రా కమిషనర్‌ను కోరారు. ఇక్కడ అభివృద్ధి పనులకు అడుగడుగునా ఆటంకాలు ఏర్పడుతున్నాయని.. హైడ్రా సహకారం ఉంటే కటోరా హౌజ్‌కు పూర్వ వైభవం తీసుకురావడం సాధ్యమౌతుందన్నారు. చారిత్రక చెరువులను కాపాడడంలో హైడ్రాకు ఉన్న అనుభవం కటోరాహౌజ్ అభివృద్ధికి దోహదపడాలని అభ్యర్థించారు. జలాశయం పునరుద్ధరణకు హైడ్రా పూర్తిస్థాయిలో సహకరిస్తుందని.. అలాగే ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని కమిషనర్ తెలిపారు. చారిత్రక జలవనరుల సంరక్షణ అత్యంత అవసరమని కమిషనర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. దీని అభివృద్ధికి సంబంధించి చేపట్టిన కార్యక్రమాలను నివేదించాలని నిర్మాణ్ ఎన్జీవో, ఆర్కియాలజీ విభాగం అధికారులను కమిషనర్ కోరారు.

# 2.30 ఎకరాల పార్కును కాపాడిన హైడ్రా

**రూ. 300ల కోట్ల విలువైన భూమికి హైడ్రా ఫెన్సింగ్**








కుత్బుల్లాపూర్, నవతరం: మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా బాచుపల్లి మండలం, గ్రామంలో 2.30 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. ఆ పక్కనే ఎమ్మార్వో కార్యాలయానికి కేటాయించిన 30 గుంటల ప్రభుత్వ భూమిని కూడా కబ్జాల చెర నుంచి హైడ్రా విడిపించింది. సర్వే నంబరు 142, 143, 144లో ఉన్న 2.30 ఎకరాల ప్రభుత్వ భూమిని 2016లో అప్పటి జిల్లా కలెక్టర్ పార్కు కోసం కేటాయించారు. మొక్కలు నాటి పార్కును అభివృద్ధి చేశారు. అర్బన్ నర్సరీని ఏర్పాటు చేశారు. వందలాది మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచారు. బోర్‌వెల్, వాటర్ సంప్, వాచ్‌మన్ గది, ఇనుప గేట్లు, ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. 2023లో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు పార్కులోని మొక్కలను ధ్వంసం చేసి నర్సరీని తొలగించారు. తమ ల్యాండ్‌గా చెబుతూ రాత్రికి రాత్రి ప్రహరీ నిర్మించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో హైడ్రా పరిశీలించింది. పార్కు స్థలంగానే నిర్ధారించింది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు మంగళవారం ఆక్రమణలను తొలగించింది. ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులను ఏర్పాటు చేసింది. అదే సర్వే నంబర్లలో 30 గుంటలు ఎమ్మార్వో కార్యాలయానికి కేటాయించిన స్థలం కూడా కబ్జాలకు గురైతే.. ఆక్రమణలను హైడ్రా తొలగించింది. 30 గుంటల ప్రభుత్వ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసి హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. పార్కు స్థలాన్ని కాపాడడంతో బాచుపల్లి నివాసితులు హైడ్రాకు ధన్యవాదాలు తెలిపారు. హైడ్రా, ప్రభుత్వానికి మద్దతుగా నినాదాలు చేశారు.

# ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న ప్రాణాలకు రక్షణ కవచం

**సైబరాబాద్ పోలీసుల మానవీయ ముందస్తు చర్య**





హైదరాబాద్, నవతరం: సమాజంలో అత్యంత దయనీయ స్థితిలో ఉన్నవారి ప్రాణాల రక్షణే లక్ష్యంగా సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని మియాపూర్ పోలీసులు మరోసారి బాధ్యతాయుతమైన, మానవీయ పోలీసింగ్‌కు ఉదాహరణగా నిలిచారు. ఇటీవల మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి వేళల్లో హిట్ అండ్ రన్ ఘటనలు నమోదవుతున్న పరిస్థితిని గమనించిన పోలీసులు, ఫుట్‌పాత్‌లపై నిద్రిస్తున్న భిక్షాటనదారుల ప్రాణాలకు తీవ్రమైన ప్రమాదం పొంచి ఉందని ముందే అంచనా వేసి, ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడంకంటే ముందే నివారించాలన్న ఉద్దేశంతో ప్రత్యేకంగా ప్రివెంటివ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌ను మియాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్ పర్యవేక్షణలో మియాపూర్ పోలీస్ సిబ్బంది సమన్వయంతో నిర్వహించి, ఉదయం వేళల్లో ఫుట్‌పాత్‌లపై నివసిస్తూ నిద్రిస్తున్న భిక్షాటనదారులను గుర్తించి వారి భద్రత, సంక్షేమాన్ని ప్రధానంగా పరిగణనలోకి తీసుకుని అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆలేటి అటమ్ వరల్డ్ ఆశ్రమానికి సురక్షితంగా తరలించారు. మొత్తం 22 మంది భిక్షాటన చేసేవారిని ఆశ్రమానికి చేర్చి, వారికి తాత్కాలిక నివాసం, ఆహారం, సంరక్షణ లభించేలా అవసరమైన ఏర్పాట్లు చేశారు. రాత్రి వేళల్లో వేగంగా ప్రయాణించే వాహనాల కారణంగా ఫుట్‌పాత్‌లపై నిద్రిస్తున్న నిరాశ్రయుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయన్న వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకొని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు ఈ చర్యలు చేపట్టామని పోలీసులు తెలిపారు. పోలీసులంటే కేవలం శాంతి భద్రతల వరకే పరిమితం కాదంటూ.. ప్రజల ప్రాణాల పట్ల పోలీస్ శాఖకు ఉన్న బాధ్యత, మానవీయ దృక్పథం, ముందస్తు ఆలోచనకు నిదర్శనంగా నిలుస్తోందని, ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్‌తో పాటు మియాపూర్ పోలీస్ సిబ్బంది చూపిన చొరవను స్థానిక ప్రజలు, వాహనదారులు, పౌరులు ప్రశంసిస్తున్నారు.

# 2.5 లక్షల ఎల్‌ఓసీని అందజేసిన కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్, నవతరం: కావలి సంజీవ అనారోగ్యంతో పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.. రెండు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను కలిసి వైద్యాపరీక్షల నిమిత్తము ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం చెయ్యాలని కోరడం జరిగింది.. మాజీ ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళి 2.50 వేల ఎల్వోసీ మంజూరు చేపించడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలలో చికిత్స పొందినవారు, చికిత్స నిమిత్తము వైద్య సేవలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది కావున ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జయరాం, నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాసరెడ్డి, కూన రాఘవేంద్ర గౌడ్, చౌడ శ్రీనివాస్, మోటే శ్రీనివాస్ యాదవ్, నాగిళ్ల శ్రీనివాస్, రమేష్ మంజూల్కర్, నర్సింగరావు, కృష్ణ యాదవ్, జిమ్ వేణు, దుగ్యాల ప్రసాద్, ఉలిపిశ్యాం, గుమస్తా మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.





## ప్రజలందరికీ అందుబాటులో ఎమ్మెల్యే కెపి. వివేకానంద్

కుత్బుల్లాపూర్, నవతరం: కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ను కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు.



## ఖాజాగూడ చెరువు కబ్జాలపై హైడ్రా దృష్టి

**::: ఫిర్యాదులపై హైడ్రా కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలన**

హైదరాబాద్, నవతరం: ఖాజాగూడ చెరువు కబ్జాల లెక్కలు తేల్చే పనిలో హైడ్రా నిమగ్నమైంది. ఖాజాగూడ చెరువు తూములు, అలుగులు మూసేయడం.. డైవర్ట్ చేయడంపై మీడియాలో వచ్చిన కథనాలతో పాటు.. ప్రజల నుంచి ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఖాజాగూడ చెరువు అలుగుతో పాటు తూములు మూసేయడం డైవర్ట్ చేసినట్టు గుర్తించారు. ఖాజాగూడ చెరువు కింద భాగంలో దీనికి అనుసంధానంగా ఉన్న చిన్న చెరువు రూపురేఖలు మార్చినట్టు గుర్తించారు. చెరువు ఆనవాళ్లు లేకుండా చేయడాన్ని గమనించారు. అలాగే చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో కొంతమంది ఆక్రమించుకుని షెడ్డులు నిర్మించినట్టు గుర్తించారు. తమది భూమి అంటున్నవారి వద్ద ఉన్న పత్రాలను పరిశీలించాలని హైడ్రా నిర్ణయించింది.



## పీఎస్ఐఓసీలో ట్రాఫిక్ సమీక్ష

హైదరాబాద్, నవతరం: సైబరాబాద్ పోలీసు కమీషనరేట్ లోని పబ్లిక్ సేఫ్టీ ఇంటిగ్రేటెడ్ ఆపరేషన్స్ సెంటర్ (పీఎస్ఐఓసీ)లో బుధవారం నాడు సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్, ఆధ్వర్యం లో ఉన్నత స్థాయి ట్రాఫిక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ట్రాఫిక్, రోడ్డు భద్రత, మౌలిక సదుపాయాల అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు.

**ప్రధానంగా చర్చించిన అంశాలు ఇవే...**

ప్రమాదకర బ్లాక్‌స్పాట్లను గుర్తించి, సరిచేయడం. అండర్‌పాస్‌లు, ఫ్లై ఓవర్‌లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జ నిర్మాణం. ఓఆర్ఆర్ వద్ద ట్రాఫిక్ బాటిల్ నెక్లను గుర్తించి, పరిష్కారాలు రూపకల్పన చేయడం. ట్రాఫిక్ అధికారులతో సమర్థవంతమైన జంక్షన్ నిర్వహణ. ఐటీ కారిడార్‌లో రద్దీ సమయాల్లో ఉద్యోగుల రాకపోకల కారణంగా ఏర్పడే ట్రాఫిక్ రద్దీ నియంత్రణ. ఆటోమేటిక్, మాన్యువల్ ట్రాఫిక్ నియంత్రణల మిశ్రమ విధానం ద్వారా జంక్షన్‌ల వద్ద రద్దీ నియంత్రణ. రోడ్ల వెడల్పు పెంచడం, ఫ్రీ లెఫ్ట్ టర్న్ లేన్‌లు నిర్మించడం. పాదచారుల భద్రత కోసం ఫుట్ పాత్ లు, స్కైవాక్‌లు అభివృద్ధి చేయడం. సర్వీస్ రోడ్‌లు, వేర్వేరు మార్గాలు, సురక్షిత రవాణా మార్గాల ద్వారా భద్రత పెంచడం. ప్రధాన రోడ్లలో నీరు నిలిచే ప్రాంతాలను (వాటర్ లాగింగ్) సరిచేయడం. డ్రయినేజ్ సిస్టమ్ మరమ్మతులు, రోడ్డు మరమ్మతులు పూర్తి చేయడం. సిసిటివి కెమెరాలను ప్రధాన జంక్షన్లలో ఏర్పాటు చేయడం. ట్రాఫిక్ సిగ్నల్‌ల మరమ్మతులు, కొత్త సిగ్నల్‌ల ఏర్పాటు. రైలింగులు, వీఎంఎస్ బోర్డులు ఏర్పాటు చేయడం. రోడ్డు విస్తరణ పనులకు సంబంధించిన సమస్యలను చర్చించడం. ఈ సమావేశంలో మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్, మాదాపూర్ ట్రాఫిక్ ఏడీసీపీ జి. హన్మంతరావు, మేడ్చల్ ట్రాఫిక్ ఏడీసీపీ వీరన్న, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకటరెడ్డి, కూకట్ పల్లి ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్య, బాలానగర్ ట్రాఫిక్ ఏసీపీ గిరిప్రసాద్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రైసింగ్ తీరును ప్రశంసించిన చంద్రశేఖరన్

పొలిటికల్ బ్యూరో, నవతరం: దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి టాటా గ్రూప్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ తో సమావేశమయ్యారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్, అభివృద్ధిలో భాగస్వామ్యం, పలు రంగాల్లో టాటా గ్రూప్ సేవల విస్తరణ వంటి అంశాలపై కీలక చర్చలు జరిపారు. తెలంగాణ రైజింగ్ విజన్2047 అంశాలతో పాటు రాష్ట్రంలోని పారిశ్రామిక అనుకూల వాతావరణం, ప్రభుత్వ దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికలను ముఖ్యమంత్రి టాటా గ్రూప్ చైర్మన్ కు వివరించారు. కేవలం పెట్టుబడుల కోసమే కాకుండా, పటిష్టమైన విధానాలు, ఫ్యూచర్ విజన్‌ను ప్రపంచానికి పరిచయం చేస్తూ తెలంగాణ ముందుకు సాగుతున్న తీరును చంద్రశేఖరన్ ప్రశంసించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రణాళికాబద్ధమైన నిర్ణయాలను అభినందించారు. హైదరాబాద్‌లోని ప్రధాన స్టేడియాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దే ఆలోచనలను ముఖ్యమంత్రి పంచుకోగా, దీనికి సానుకూలంగా స్పందించిన చంద్రశేఖరన్, స్టేడియాల అభివృద్ధిలో ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దేశంలో ఉన్న క్రీడాప్రతిభకు తగిన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. 2036 ఒలింపిక్స్‌లో భారత్ పతకాలు సాధించడమే లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు, క్రీడా మౌలిక వసతుల అభివృద్ధిని చేపట్టామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. టాటా టెక్నాలజీస్ సహకారంతో తెలంగాణలోని 65 ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చుతున్నామని, ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలను స్కిల్ సెంటర్లుగా అభివృద్ధి చేసే ప్రణాళికలతో పాటు, ఆనంద్ మహీంద్రా సారథ్యంలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు గురించి ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై టాటా గ్రూప్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. రాజస్థాన్, మహారాష్ట్రలలో నీటి వనరుల పునరుద్ధరణలో టాటా




గ్రూప్‌నకు ఉన్న అనుభవాన్ని గుర్తు చేస్తూ, మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేందుకు సుముఖత వ్యక్తం చేశారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలు పెరిగేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ప్రఖ్యాత ఆధ్యాత్మిక క్షేత్రాలైన మేడారం, వేములవాడ, భద్రాచలం వంటి చోట్ల హోటళ్ల ఏర్పాటుకు టాటా గ్రూప్ ఆసక్తి చూపింది. శ్రీశైలం రహదారి వెంబడి అంతర్జాతీయ స్థాయి రిసార్ట్ ఏర్పాటుపై సానుకూలంగా స్పందించింది. వీటితో పాటు ఏఐ డేటా సెంటర్లు, సెమీకండక్టర్, ఈవీ తయారీ రంగాల్లో కొత్త పరిశ్రమల స్థాపనపైనా చర్చించారు. ఈ సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# ప్రపంచంలోనే తొలిసారి ‘స్విస్ మాల్’ ఏర్పాటు చేయాలి

స్విస్, నవతరం: ప్రపంచ ఆర్థిక వేదిక 2026 సందర్భంగా దావోస్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ లూసియర్ బ్రోడార్ తో సమావేశమయ్యారు. భారత్‌స్విట్జర్లాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య సహకార పెంపుపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలంగాణ రైజింగ్2047 విజన్‌ను స్విస్ ప్రతినిధులకు వివరించారు. హైదరాబాద్‌లో ప్రపంచంలోనే తొలిసారి ‘స్విస్ మాల్’ ఏర్పాటు చేయాలనే ఆలోచనను ముఖ్యమంత్రి ప్రతిపాదించగా, స్విస్ బృందం సానుకూలంగా స్పందించింది. ఇద్దరు ముఖ్యమంత్రులు ఫుట్‌బాల్ క్రీడాకారులే కావడంతో, క్రీడల రంగంలో భాగస్వామ్యంపై కూడా విస్తృతంగా చర్చించారు. క్రీడా శిక్షణ, మౌలిక వసతుల అభివృద్ధిలో కలిసి పనిచేయవచ్చని అభిప్రాయపడ్డారు. సంస్కృతి, విద్య, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ రంగాల్లో, హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్, క్రీడల విభాగాల్లో పరస్పర సహకారానికి అవకాశాలపై ఇద్దరు ముఖ్యమంత్రులు అభిప్రాయాలు పంచుకున్నారు. రిటైల్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో అవకాశాలపై చర్చించారు. మహిళా సాధికారతకు సంబంధించి స్వయం సహాయక సంఘాల కార్యక్రమాలపై స్విస్ బృందం ఆసక్తి కనబరిచింది. పరస్పర సహకార అంశాలు పరిశీలించేందుకు త్వరలోనే స్విట్జర్లాండ్ బృందం హైదరాబాద్‌లో పర్యటిస్తుందని వాడ్ రాష్ట్ర పరిశ్రమలు, ఆర్థిక శాఖ మంత్రి ఇసబెల్ మోరెట్ తెలిపారు.

# అభివృద్ధి చెందిన ‘భారతదేశం - ఉత్తరప్రదేశ్‘

లక్నో, నవతరం: జనవరి 24 నుండి 26 వరకు జరగనున్న “ఉత్తరప్రదేశ్ దినోత్సవం“ కోసం ఏర్పాట్లను ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ బుధవారం ఉదయం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. అధికారులను దిశానిర్దేశం చేస్తూ, ఈ కార్యక్రమం కేవలం ఒక అధికారిక కార్యక్రమం కాదని, ప్రజల మద్దతుతో రాష్ట్ర గుర్తింపు, విజయాలు, సామర్థ్యాన్ని ప్రదర్శించడానికి ఒక శక్తివంతమైన అవకాశం అని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్ దినోత్సవాన్ని ప్రతి స్థాయిలో రాష్ట్ర ఆత్మను ప్రతిబింబించే ప్రజా ఉత్సవంగా జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ సంవత్సరం ఉత్తరప్రదేశ్ దినోత్సవానికి ముఖ్య అతిథిగా హోం & సహకార మంత్రి అమిత్ షా హాజరు కావడం ఈ కార్యక్రమానికి ఒక ప్రత్యేకమైన జాతీయ గుర్తింపును ఇస్తుందని ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రధాన కార్యక్రమం రాజధాని లక్నోలోని రాష్ట్రీయ ప్రేరణ స్థల్‌లో జరుగుతుంది, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది, రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ఉత్తరప్రదేశ్ దినోత్సవాన్ని జరుపుకోవచ్చని నిర్ధారిస్తుంది. జనవరి 24న జరిగే ప్రధాన కార్యక్రమంలో వివిధ రంగాలలో అత్యుత్తమ కృషి చేసిన అన్ని జిల్లాల నుండి ప్రముఖ పౌరులను ఆహ్వానించడం ద్వారా రాష్ట్రం యొక్క సమిష్టి విజయాలను సత్కరిస్తారు. ఈ కాలంలో, “అభివృద్ధి చెందిన భారతదేశం - అభివృద్ధి చెందిన ఉత్తరప్రదేశ్“ అనే ఇతివృత్తం ఆధారంగా ఒక ప్రత్యేక ప్రదర్శన, చేతిపనుల ప్రదర్శన నిర్వహించబడుతుంది, “ఒక జిల్లా - ఒక వంటకాలు“ ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా ఉంటాయి. 2025-26 సంస్కృతి ఉత్సవం కింద ప్రతిపాదించబడిన సాంస్కృతిక కార్యక్రమాలను ఉత్తరప్రదేశ్ దినోత్సవంతో సమర్థవంతంగా అనుసంధానించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. “మన సంస్కృతి - మన గుర్తింపు“ స్ఫూర్తికి



అనుగుణంగా, జానపద, శాస్త్రీయ, సమకాలీన కళారూపాలకు వేదిక కల్పించాలి మరియు కళాకారులు మరియు సందర్శకులకు తగిన సౌకర్యాలు కల్పించాలి. 2026 ఉత్తరప్రదేశ్ దినోత్సవం రాష్ట్ర సంస్కృతి, అభిరుచి, చేతిపనులు, అభివృద్ధి దృక్పథాన్ని కలిపి ప్రదర్శించే కార్యక్రమంగా ఉండాలని, ఇది ప్రతి సందర్శకుడికి స్ఫూర్తిదాయకంగా, చిరస్మరణీయంగా, గర్వకారణంగా మారుతుందని ఆయన అన్నారు.



# అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

## ::: స్థానిక సమస్యల పరిశీలన, పరిష్కారం

సంగారెడ్డి, నవతరం: పటాన్చెరు డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పటాన్చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ HMWS&SB మేనేజర్ అరుణ్ కుమార్, ఎస్ఎఫ్ఏ గోవింద్ లతో కలిసి పర్యటించారు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్. ఈ సందర్భంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య వల్ల మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తుందని కార్పొరేటర్ కు తెలియజేయగా సమస్యను పరిశీలించిన కార్పొరేటర్ స్థానిక ప్రజలకు ఇబ్బంది కలగకుండా వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. అనంతరం శాంతినగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ కాలనీలో పలు చోట్ల డ్రైనేజీ సమస్య ఉందని తెలియజేయగా వెంటనే సమస్యను పరిష్కరించాలని HMWS మేనేజర్ అరుణ్ ను ఆదేశించడం జరిగింది. పదే పదే డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా జిహెచ్ఎంసి సిబ్బంది, HMWS సిబ్బంది కాలనీలలో పర్యటించి డ్రైనేజీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, సస్యలపై సత్వరమే స్పందించి పరిష్కరించాలని కార్పొరేటర్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో HMWS&SB మేనేజర్ అరుణ్ కుమార్, ఎస్ఎఫ్ఏ గోవింద్, మాజీ వార్డు కమిటీ సభ్యులు వీరా రెడ్డి,నవీన్ రెడ్డి, అజ్మత్ అజ్జు,స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు

## క్షమాపణ చెప్పకపోతే నిరాహార దీక్షకు కూర్చుంటా - ఎంపీ మల్లు రవి

హైదరాబాద్, నవతరం: పూర్తి సమాచారం తెలుసుకోకుండా నాపై ఆరోపణ చేసిన వారందరూ క్షమాపణ చెప్పాలి. అసలు గొడవ జరగకుండా ఎమ్మెల్యేను అక్కడినుంచి తీసుకెళ్ళాను. నా సమక్షంలో ఎమ్మెల్యే పైన దాడి జరిగితే అది మంచిది కాదని పక్కకు తీసుకెళ్లాను అంతే. నా ప్రతిష్ట, కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట చెడగొట్టడానికి తిట్టకపోయినా తిట్టినట్టు.. కొట్టకపోయినా కొట్టినట్టు.. దళితుడి మీద దాడి చేసినట్టు తప్పుడు సమాచారాన్ని వివిధ మాధ్యమాల ద్వారా ప్రచారం చేశారు.



నమస్తే తెలంగాణ పేపర్ సహా.. తప్పుడు ప్రచారం చేసిన వారందరూ మాకు క్షమాపణ చెప్పాలి. నాకు, సీఎం రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పకపోతే నేను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అనుమతి తీసుకొని.. క్షమాపణ చెప్పేంతవరకు గాంధీ మార్గంలో నేను నిరాహార దీక్షకు కూర్చుంటానన్నారు ఎంపీ మల్లు రవి.

# సంప్రదాయ పద్ధతిలో నవరాత్రి ఉత్సవాలు

కూకట్పల్లి, నవతరం: భక్తిశ్రద్ధలతో బొమ్మల కొలువు నిర్వహణ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని స్థానిక కాలనీలో మహిళలు ఘనంగా బొమ్మల కొలువు కార్యక్రమాన్ని నిర్వహించారు. సంప్రదాయ పద్ధతిలో వివిధ దేవతామూర్తులు, పౌరాణిక ఘట్టాలను ప్రతిబింబించే బొమ్మలను ఆకర్షణీయంగా అలంకరించి ప్రదర్శించారు. విద్యుత్ దీపాల వెలుగులు, పుష్పాల సౌందర్యంతో బొమ్మల కొలువు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి కాలనీ మహిళలు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనంగా ఈ బొమ్మల కొలువు నిలిచిందని స్థానికులు పేర్కొన్నారు.



# కర్ణాటకలో 60 ఏళ్లు పైబడిన జర్నలిస్టులకు చికిత్సపై 75% తగ్గింపు

## సీనియర్ జర్నలిస్టులకు యశస్విని మరియు పెన్షన్ ప్రయోజనాలను సరళీకృతం చేయనున్న ప్రభుత్వం

బెంగళూరు, జనవరి 21: సమాజాన్ని సరిదిద్దడానికి మరియు మార్గనిర్దేశం చేయడానికి తమ జీవితాలను అంకితం చేసిన జర్నలిస్టులకు ప్రత్యేక ప్రయోజనాలను అందించడానికి మా విభాగం చొరవ తీసుకుంది. 60 ఏళ్ల పైబడిన అన్ని జర్నలిస్టులు వైద్య విద్య శాఖ పరిధిలోని అన్ని ఆసుపత్రులలో వైద్య చికిత్సపై 75% రాయితీని పొందుతారు. వారు నామమాత్రపు రుసుము మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని వైద్య విద్య, నైపుణ్యాభివృద్ధి, జీవనోపాధి మరియు రాయచూర్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి డాక్టర్ శరణ్ ప్రకాష్ ఆర్. పాటిల్ అన్నారు. వైద్య విద్య శాఖ, జయదేవా ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్డియోవాస్కులర్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ మరియు సీనియర్ జర్నలిస్ట్స్ ఫోరం బుధవారం ఇక్కడ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులకు హెల్త్ కార్డులను పంపిణీ చేసిన తర్వాత ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రితో సంప్రదించి, మిగిలిన 25% చికిత్స ఖర్చులపై రాయితీ మంజూరు చేయడంపై రాబోయే రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. “జర్నలిస్టులు మన ప్రభుత్వ బాధ్యత. పదవీ విరమణ చేసిన సీనియర్ జర్నలిస్టులు గౌరవప్రదమైన జీవితాన్ని గడపగలరని నిర్ధారించుకోవడానికి మేము కట్టుబడి ఉన్నాము” అని ఆయన అన్నారు. తమ వృత్తి ద్వారా సమాజానికి గణనీయమైన కృషి చేసి పదవీ విరమణ చేసిన సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యాలు కల్పిస్తున్నామని, ఈ పెన్షన్ పథకం నియమాలు మరియు విధానాలను సరళీకృతం చేయడానికి చర్యలు తీసుకుంటామని డాక్టర్ పాటిల్ తెలిపారు. అధికారులతో చర్చించిన తర్వాత, యశస్విని ఆరోగ్య పథకం ప్రయోజనాలను సీనియర్ జర్నలిస్టులకు కూడా విస్తరించాలని నిర్ణయం తీసుకుంటామని మంత్రి అన్నారు. “రాజ్యాంగంలోని నాల్గవ స్తంభమైన మీడియా ప్రతినిధులకు మంచి ఆరోగ్య సౌకర్యాలు కల్పించడం మా ప్రాథమిక లక్ష్యం. ఈ దిశలో, జయదేవ ఇన్స్టిట్యూట్ ద్వారా సీనియర్ జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు జారీ చేయబడుతున్నాయి” అని ఆయన పేర్కొన్నారు. జయనగర్ ఎమ్మెల్యే సి.కె. రామమూర్తి, జయదేవ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ బి. దినేష్, సీనియర్ జర్నలిస్ట్స్ ఫోరం అధ్యక్షుడు ఆర్.పి. సాంబ సదాశివరెడ్డి, సీనియర్ అధికారులు, ఎం.ఎ. పొన్నప్ప, వెంకటేష్ ప్రసాద్ మరియు ఇతరులు పాల్గొన్నారు.




Navataram Telugu Daily Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747,
Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: pressmanbharat@gmail.com, Telangana State
Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com